www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 208 | శనివారం | 25 జులై, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ అనేది సాధారణ ఘటన కాదు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత సున్నితమైన సమస్య. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ఈ కేసులో బాధ్యులైన వారిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపాం.

– ప్రధాని నరేంద్ర మోదీ



**వచ్చే వారం పార్లమెంట్‌లో కొత్త బిల్లు**

**దోషులపై కఠిన చర్యలకు ప్రత్యేక నిబంధనలు**

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులతో వేగవంతమైన విచారణ: ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే నిబంధనలతో కూడిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. మాన్సూన్ సమావేశాల రెండో వారంలోనే బిల్లును సభ ముందుకు తీసుకువచ్చి వీలైనంత త్వరగా ఆమోదింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వీడియో సందేశం ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోదీ.. శుక్రవారం జరగనున్న కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పేపర్ లీక్‌ల అంశంపై సమగ్రంగా చర్చించి, మంత్రివర్గ సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం బిల్లుకు తుది రూపు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ అనేది సాధారణ ఘటన కాదని, లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాల భవిష్యత్తుతో తరువాయి 2లో..



# ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన

- నీట్ పేపర్ లీక్ వివాదంలో 47 మంది అధికారుల తొలగింపు
- మరికొందరిపై క్రిమినల్, న్యాయపరమైన చర్యలకు సిద్ధం
- నిరసనలతో సంస్కరణలకు శ్రీకారం.. విద్యాశాఖలో వరుస మార్పులు

**న్యూఢిల్లీ:** నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. ఈ వ్యవహారంలో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లో భారీ ప్రక్షాళన చేపట్టింది. 47 మంది అధికారులను విధుల నుంచి తొలగించగా, మరికొందరిపై న్యాయపరమైన, క్రిమినల్ చర్యలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శుక్రవారం వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని ఇటీవల పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు బదిలీ చేసిన మరుసటి రోజే ఈ నిర్ణయాలు వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్‌టీఏలో సమూల మార్పులు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణాత్మక చర్యలు అమలు చేయనున్నామని అధికారులు వెల్లడించారు. సంస్థ పనితీరును మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలాఉంటే నీట్ పేపర్ లీక్‌తో పాటు సీబీఎస్ఈ డిజిటల్ మూల్యాంకనంలో చోటుచేసుకున్న లోపాలపై విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్దఎత్తున నిరసనలు తరువాయి 2లో..



## ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకుంటేనే చర్చలు

- విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే
- విద్యార్థులపై పోలీస్ దాడులకు ప్రధాని క్షమాపణ చెప్పాలి
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదు.. మైక్ కట్ చేశారు
- విద్యార్థుల డిమాండ్లకే కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తోందని
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

2

## విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఢిల్లీ విద్యార్థుల ఆందోళనకు బీఆర్ఎస్ సంఘీభావం
- హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష

2

## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

2

- క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఆదేశం



## జై జగన్నాథ్

జగన్నాథ రథయాత్రలో కీలక ఘట్టమైన బహుడా యాత్ర శుక్రవారం వైభవంగా జరిగింది. వారంరోజుల పాటు గుండిచా ఆలయంలో కొలువుదీరిన శ్రీ జగన్నాథుడు, అన్న బలభద్రుడు, సోదరి సుభద్రాదేవి తిరిగి శ్రీమందిరానికి చేరుకున్నారు. సుమారు 2.6 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన మూడు మహా రథాలు రాత్రి ఆలయ సింహద్వారం వద్దకు చేరుకోగా, లక్షలాది మంది భక్తులు 'జై జగన్నాథ్', 'హరిబోల్' నినాదాలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

## సింగరేణిని ప్రపంచస్థాయికి తీసుకెళ్తాం



- బొగ్గుకే పరిమితం కాకుండా కొత్త ఖనిజాలు, స్వచ్ఛ ఇంధన రంగాల్లో విస్తరిస్తాం
- 15–20 ఏళ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ చేపట్టాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

2



# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

**ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు**

**పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ**

**క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ సమీక్ష**

**ప్రజానావ, హైదరాబాద్:** నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాలకు సమీపంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండే ప్రాంతాల్లోనే గృహాలు నిర్మించాలని స్పష్టం చేశారు. శుక్రవారం క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి గృహ నిర్మాణానికి వినియోగించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో అనువైన స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న భూములను ఇందిరమ్మ ఇళ్ల కోసం వినియోగించి, అవసరమైతే ఆయా శాఖలకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను నగరానికి దూరంగా నిర్మిస్తే లబ్ధిదారులు ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి కాలనీలు భవిష్యత్తులో నిరుపయోగంగా మారే అవకాశం ఉంటుందని తరువాయి 2లో..

# ప్రధాన్ తప్పుకుంటేనే చర్చలు

- విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** నీట్‌తో పాటు వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వంతో ఎలాంటి చర్చలు జరపబోమని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే పదవికి రాజీనామా చేయాలని, ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు ప్రదర్శించిన కఠిన వైఖరికి ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు ఎలాంటి చర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉండదని తేల్చి చెప్పారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులు చర్చ ప్రారంభించాలని కోరారని తెలిపారు. ప్రతిపక్ష అభిప్రాయాన్ని సభలో వినిపించేందుకు అవకాశం కల్పించలేదని విమర్శించారు.

### విద్యార్థుల డిమాండ్లకే మద్దతు

ఆందోళన చేస్తున్న విద్యార్థుల డిమాండ్లకే కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తోందని రాహుల్ పేర్కొన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, విద్యార్థులపై బలప్రయోగానికి పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌లు, విద్యార్థుల ఆందోళనలు, పోలీసుల చర్యల అంశాలపై ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్ర ప్రతిష్ఠంభన నెలకొన్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# కాళేశ్వరంపై శాస్త్రీయ నిర్ణయాలే

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కేంద్రానికి పూర్తి సాంకేతిక వివరాలు పంపాలి
- నీటి పారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశం

**ప్రజానావ, హైదరాబాద్:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర సాంకేతిక నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సూచనల మేరకే ప్రస్తుతం మూడు బ్యారేజీలను నీటి నిల్వ లేకుండా 'ఫ్రీ ఫ్లో' విధానంలో నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్‌తో పాటు పలువురు సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. భవిష్యత్తులో బ్యారేజీల్లో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలను పునఃప్రారంభించాలా వద్దా అనే అంశంపై రాజకీయ ఒత్తిళ్లు లేదా ఊహాగానాల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే నివేదికలో ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జీపీఆర్) పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫొటోలు, ఇతర ఇంజినీరింగ్ ఆధారాలను తప్పనిసరిగా జతచేయాలని అధికారులను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం బ్యారేజీలను నీటి నిల్వకు, పంపింగ్‌కు ఎందుకు వినియోగించడం లేదన్న విషయాన్ని కూడా శాస్త్రీయ ఆధారాలతో కేంద్రానికి వివరించి, నిపుణుల అధికారిక అభిప్రాయం కోరాలని సూచించారు.

### రెసిడెంట్ కమిషనర్ ద్వారా నివేదిక

జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ ద్వారా స్వయంగా సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన ప్రతి అంశం అధికారిక రికార్డుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కేంద్ర జల్ శక్తి మంత్రి చేసిన వ్యాఖ్యలు, మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన లేఖల్లో బ్యారేజీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నప్పటికీ, ఎన్‌డీఎస్‌ఏ సూచించిన 'ఫ్రీ ఫ్లో' విధానంపై ప్రత్యేక మార్గదర్శకాలు లేవని అధికారులు సమావేశంలో వివరించారు. కాళేశ్వరం బ్యారేజీలపై జరుగుతున్న ప్రతి సాంకేతిక పరిశీలన, ప్రతి పరీక్ష కూడా కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే జరుగుతోందని మంత్రి తెలిపారు.

### అన్నారం బ్యారేజీపై ఆందోళన

సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిర్వహించిన తాజా జీపీఆర్ పరీక్షల విశ్లేషణ తుది దశకు చేరుకుందని అధికారులు వెల్లడించారు. అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద ఖాళీలు ఉన్నట్లు సాంకేతిక ఆధారాలు లభించాయని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ నీటిని నిల్వ చేయడం సురక్షితం కాదని వివరించారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సంబంధించిన కాన్సెప్ట్ డిజైన్ ఈ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధమవుతుందని, సెప్టెంబర్ మధ్య నాటికి ప్రాథమిక వ్యయ అంచనాలు కూడా అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై అదనపు సాంకేతిక విశ్లేషణలు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని, అనంతరం వాటిని టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ ముందుంచనున్నట్లు వెల్లడించారు.

# మా జోలికొస్తే రాజకీయ సమాధి తప్పదు

- మేం డప్పులూ కొడతాం.. దండోరా మోగిస్తాం
- కోమటిరెడ్డి బ్రదర్స్‌కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హెచ్చరిక

**ప్రజానావ, సూర్యాపేట:** కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు బహిర్గతమయ్యాయి. తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ జోలికి వస్తే రాజకీయంగా తగిన సమాధానం చెబుతామని హెచ్చరిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా మాట్లాడిన సామేల్, మా జోలికి వస్తే రాజకీయ సమాధి తప్పదు. మేం డప్పులు కొడతాం.. దండోరా మోగిస్తాం. అహంకార రాజకీయాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు అని వ్యాఖ్యానించారు. తన నియోజకవర్గంలో తనకు సమాచారం ఇవ్వకుండా పర్యటించడం ప్రజాప్రతినిధుల వ్యవస్థకు విరుద్ధమని ఆయన అన్నారు. తుంగతుర్తికి ఎన్నికైన ఎమ్మెల్యేగా తనను పక్కనపెట్టి కార్యక్రమాలు నిర్వహించడం సరైన పద్ధతి కాదని, కనీస ప్రోటోకాల్ కూడా పాటించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కోమటిరెడ్డి సోదరులు ఎస్సీ నియోజకవర్గాల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించిన సామేల్, మాదిగ సమాజాన్ని ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దని హెచ్చరించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు జోక్యం చేసుకుని స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్‌ను వీడి బీజేపీలోకి ఎందుకు వెళ్లారో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నాయకులు తమ తమ నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఇతర నియోజకవర్గాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదని అన్నారు. అనంతరం వర్ధమానుకోట గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం, రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని సామేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సామేల్‌ను గెలిపించడం నా తప్పే

- తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు, ప్రజలకు క్షమాపణ చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రజానావ, భువనగిరి:** తనకు ఎవరి పట్లా వ్యక్తిగత విభేదాలు లేవని, పార్టీ కార్యకర్తల గౌరవం, కాంగ్రెస్ బలోపేతమే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శుక్రవారం భువనగిరిలో మీడియాతో మాట్లాడిన ఆయన, తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. సామేల్‌ను గెలిపించేందుకు తాను కృషి చేశానని, ఇప్పుడు తనపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి సామేల్‌కు కాంగ్రెస్ టికెట్ వచ్చేలా తాను ప్రయత్నించానని, ఆయన విజయం కోసం తన అభిమానులు, పార్టీ కార్యకర్తలంతా కష్టపడ్డారని రాజగోపాల్‌రెడ్డి గుర్తుచేశారు. తప్పుడు వ్యక్తిని బరిలోకి దింపి గెలిపించడం నా తప్పే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### వ్యక్తిగత విమర్శలు చేయలేదు

మందుల సామేల్‌పై తాను ఎప్పుడూ వ్యక్తిగతంగా మాట్లాడలేదని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఎమ్మెల్యేగా గౌరవం ఇస్తున్నామని, ఆయన వ్యాఖ్యలకు ప్రతిస్పందించవద్దని తన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సంయమనం పాటించాలని కోరారు.

### ఆయారాం-గయారాంలకు భయపడను

తాను ఎవరికీ వ్యతిరేకం కాదని, అయితే పార్టీ సిద్ధాంతాలను విస్మరించే ఆయారాం-గయారాం రాజకీయాలకు భయపడబోనని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిని గౌరవిస్తామని, అదే సమయంలో పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో నిబద్ధతతో పనిచేస్తున్న పాత కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ జోక్యం చేసుకుని కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. తుంగతుర్తి ప్రజలు తనను నమ్మి సామేల్‌ను గెలిపించారని, అందుకే వారికి తాను క్షమాపణ చెబుతున్నానని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తల గౌరవాన్ని కాపాడేందుకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటానని, వారి ప్రయోజనాల కోసం చివరివరకు పోరాడతానని స్పష్టం చేశారు.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రజల పని ప్రదేశాలకు చేరువలోనే గృహాలు నిర్మించాలని సూచించారు. క్యూర్ పరిధిలో ఒక్కో ప్లాట్‌ను సుమారు 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయం సుమారు రూ.11 లక్షలు కాగా, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారులు భరించాల్సి ఉంటుంది.

### తొలి దశలో 7,680 ఇండ్లు

తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, ఉప్పల్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అదే ఉద్రిక్తత!

- పశ్చిమాసియాలో భగ్గుమంటున్న యుద్ధం
- గల్ఫ్‌లో అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు.. సైనిక లక్ష్యాలపై అమెరికా ప్రతీకార దాడులు
- 13వ రోజూ కొనసాగిన క్షిపణులు, డ్రోన్ల దాడులు
- హర్మూజ్, బాబ్ ఎల్–మండెబ్ జలసంధుల్లో పెరిగిన ఉత్కంఠ
- దౌత్య ప్రయత్నాల్లో కనిపించని పురోగతి

**బాగ్దాద్:** అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న సైనిక ఘర్షణలు మరింత ఉధృతమయ్యాయి. వరుసగా 13వ రోజు కూడా ఇరు దేశాలు పరస్పరం క్షిపణులు, డ్రోన్లు, వైమానిక దాడులతో ఒకదానిపై మరొకటి విరుచుకుపడ్డాయి. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు జరపగా, ప్రతిగా అమెరికా ఇరాన్‌లోని కీలక సైనిక, నౌకాదళ స్థావరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దీంతో పశ్చిమాసియా అంతటా ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాక్‌లోని ఇర్బిల్ నగరంలోని అమెరికా సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుడు పదార్థాలతో కూడిన ఐదు డ్రోన్లను ఇరాన్ ప్రయోగించినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. వాటిని అమెరికా నేతృత్వంలోని బలగాలు గాల్లోనే కూల్చివేశాయి. కువైట్‌లోని ఉద్దైరి అమెరికా స్థావరంపై దాడి చేసి మూడు ఆయుధ నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. అలాగే బహ్రెయిన్‌లోని అమెరికా నౌకాదళం ఐదో ఫ్లీట్‌కు చెందిన నిఘా కేంద్రాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. అయితే ఈ వాదనలపై అమెరికా సెంట్రల్ కమాండ్ స్పందించలేదు. బహ్రెయిన్, జోర్డాన్ దేశాలు తమ గగనతలంలోకి వచ్చిన ఇరాన్ వైమానిక దాడులను అడ్డుకున్నట్లు వెల్లడించాయి. ఇరాన్ ఉత్తర ప్రాంతంలోని రివల్యూషనరీ గార్డ్ నౌకాదళ స్థావరంతో పాటు హర్మూజ్ జలసంధి సమీపంలోని ఖేష్మ్ ద్వీపం, ఇస్ఫహాన్, ఖుజెస్తాన్, ఫార్స్ ప్రావిన్స్‌లలోని పలు సైనిక స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ప్రాంతీయ సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకలకు ముప్పు కలిగించే ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఈ దాడుల ఉద్దేశమని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇక ప్రపంచ చమురు, సహజవాయువు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ ప్రభావం కొనసాగుతుండగా, మరోవైపు ఇరాన్‌కు మద్దతుగా ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో రెండు సౌదీ చమురు ట్యాంకర్లపై దాడులు జరిపారు. దీంతో బాబ్ ఎల్–మండెబ్ జలసంధిలో కూడా వాణిజ్య నౌకల రాకపోకలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు అంతర్జాతీయ చమురు సరఫరా, ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

### పెరుగుతున్న ప్రాణనష్టం

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 3,434 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ ఆరోగ్య శాఖ వెల్లడించింది. హోర్మూజ్ జలసంధి పరిసరాల్లో సుమారు 400 నౌకల్లో చిక్కుకుపోయిన 6 వేల మంది నావికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతర్జాతీయ సముద్ర సంస్థ (ఐఎంఓ) తెలిపింది. వారికి ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్, కుటుంబాలతో సమాచార మార్పిడికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం అత్యవసర విజ్ఞప్తి చేసింది. ఇదిలాఉంటే యుద్ధానికి ముగింపు పలికే దిశగా ఇప్పటివరకు ఎలాంటి దౌత్యపరమైన పురోగతి కనిపించడం లేదు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీతో సమావేశమైనప్పటికీ మధ్యవర్తిత్వం అవసరం లేదని, అమెరికా తన వైఖరిని మార్చుకోవాల్సిందేనని అరాఘ్చీ స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు వచ్చే వారం అమెరికా వెళ్లి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం కానున్నారు. ఈ పరిణామాలతో పశ్చిమాసియా సంక్షోభం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# జై జగన్నాథ్ నినాదాలతో మార్మోగిన పూరీ

- వైభవంగా ముగిసిన బహుడా యాత్ర
- శ్రీమందిరానికి చేరుకున్న జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర రథాలు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- భద్రత నడుమ ఘనంగా తిరుగు రథయాత్ర

**భువనేశ్వర్:** జగన్నాథ రథయాత్రలో కీలక ఘట్టమైన బహుడా యాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. వారంరోజుల పాటు గుండిచా ఆలయంలో కొలువుదీరిన శ్రీ జగన్నాథుడు, అన్న బలభద్రుడు, సోదరి సుభద్రాదేవి తిరిగి శ్రీమందిరానికి చేరుకున్నారు. సుమారు 2.6 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన మూడు మహా రథాలు రాత్రి ఆలయ సింహద్వారం వద్దకు చేరుకోగా, లక్షలాది మంది భక్తులు 'జై జగన్నాథ్', 'హరిబోల్' నినాదాలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సాయంత్రం 4.30 గంటలకు బలభద్రుడి తాలధ్వజ రథాన్ని ముందుగా లాగగా, అది తొలుత సింహద్వారం వద్దకు చేరుకుంది. అనంతరం సుభద్రాదేవి దర్పదళన్ రథం చేరుకుంది. చివరగా శ్రీ జగన్నాథుడి నందిఘోష రథం రాత్రి 10.57 గంటలకు ఆలయ ముఖద్వారం వద్దకు చేరుకోవడంతో బహుడా యాత్ర ముగిసింది. బహుడా యాత్ర సందర్భంగా విషాద ఘటన కూడా చోటుచేసుకుంది. సుభద్రాదేవి రథాన్ని లాగుతున్న సమయంలో కటక్‌కు చెందిన ఓ భక్తుడు ఊపిరాడక మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఈ ఏడాది రథయాత్రకు సంబంధించి మృతుల సంఖ్య మూడుకు చేరింది. గత జూలై 16న జరిగిన ప్రధాన రథయాత్రలో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. రద్దీ, ఉక్కపోత కారణంగా పలువురు అస్వస్థతకు గురయ్యారు.

# సింగరేణిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాం

- బొగ్గుకే పరిమితం కాకుండా కొత్త ఖనిజాలు, స్వచ్ఛ ఇంధన రంగాల్లో విస్తరిస్తాం
- 15–20 ఏళ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ చేపట్టాలి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం



**ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి సంస్థను కాపాడి, బలోపేతం చేసి అంతర్జాతీయ స్థాయికి విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని భరోసా ఇచ్చారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ, జెన్‌కో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే 15–20 ఏళ్లలో ఇంధన రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటాయని, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు విస్తరించడంతో బొగ్గు వినియోగం క్రమంగా తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల అన్వేషణ, మైనింగ్‌తో పాటు కొత్త ఇంధన రంగాల్లో అవకాశాలను అన్వేషించాలని సూచించారు. ప్రైవేట్ సంస్థలతో పోటీ పెరిగిన నేపథ్యంలో నాణ్యత, నిర్వహణ సామర్థ్యం, వ్యయ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టి, శుద్ధీకరణ, గ్రేడ్ బ్లెండింగ్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని సూచించారు. గత ప్రభుత్వానికి దీర్ఘకాలిక ప్రణాళిక లేమితో కొత్త బొగ్గు బ్లాకులను సాధించడంలో, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు అవసరమైన ఏర్పాట్లలో నిర్లక్ష్యం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల–2 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించినట్లు తెలిపారు. సింగరేణి వేలాది కార్మిక కుటుంబాల జీవనాధారమని, సంస్థ లాభదాయకంగా ఉంటేనే వారి భవిష్యత్తు భద్రంగా ఉంటుందని భట్టి పేర్కొన్నారు. ప్రతి గని స్థాయిలో కార్మికులతో చర్చలు జరిపి వారి సూచనలతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో కీలక ఖనిజాల వేలాల్లో పాల్గొని, సింగరేణి అనుభవాన్ని అంతర్జాతీయ ప్రాజెక్టులకు విస్తరించే దిశగా అడుగులు వేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇకపై బోర్డు సమావేశాల్లో సంస్థ విస్తరణ, రాబోయే పదేళ్ల వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు.

### సింగరేణి ఉనికికి ప్రైవేటీకరణే ముప్పు

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే ముప్పు వాటిల్లుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మణుగూరు ఓపెన్‌కాస్ట్ గనిని పరిశీలించిన ఆయన, గతంలో బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో రెండు బ్లాకులు ప్రైవేటుపరం అయ్యాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వేలాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుందని తెలిపారు. రాబోయే 20 ఏళ్ల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునే కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బొగ్గు కొరత ఏర్పడిందని విమర్శించిన భట్టి, తాడిచెర్ల బ్లాక్ కేటాయింపు శుభపరిణామమని, భవిష్యత్‌లో మరిన్ని బ్లాకులు సింగరేణికి దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

- క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఆదేశం
- ధిక్కరణ పిటిషన్లపై 27న పూర్తి వివరణ ఇవ్వాలని స్పష్టం చేసిన ధర్మాసనం



**ప్రజానావ, హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై దాఖలైన మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్ల విచారణలో తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారనే ఆరోపణలపై జూలై 27న క్షమాపణలతో కూడిన సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కమిషనర్‌ను ఆదేశించింది. ఆ అఫిడవిట్ ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. హైదరాబాద్ సమీపంలోని లోతుకుంట గ్రామంలో 40 ఎకరాల భూమిపై హక్కు తమదేనంటూ ఓ రియల్ ఎస్టేట్ సంస్థ దాఖలు చేసిన ధిక్కరణ పిటిషన్లను హైకోర్టు విచారించింది. ఈ భూమిలోకి హైడ్రా అధికారులు పదేపదే అక్రమంగా ప్రవేశిస్తూ కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్నారని సంస్థ ఆరోపించింది. ఈ నెల 23న భూమి రక్షణ కోసం సైన్యాన్ని మోహరించాలని, హైడ్రా సిబ్బంది అక్కడికి వస్తే వారిని అదుపులోకి తీసుకుని వాహనాలతో సహా కోర్టు ఎదుట హాజరుపరచాలని హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన న్యాయాధికారి ఇచ్చిన హామీ మేరకు, హైడ్రా కమిషనర్ కోర్టు ఆదేశాలను పూర్తిగా పాటిస్తానని అఫిడవిట్ సమర్పిస్తారని పేర్కొనడంతో ఆ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. శుక్రవారం హైడ్రా తరఫున దాఖలైన కౌంటర్ అఫిడవిట్‌లో వివాదాస్పద 40 ఎకరాల భూమిలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేదని, సంస్థ ఆరోపణలు నిరాధారమని కమిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ వివరణపై అసంతృప్తి వ్యక్తం చేసిన హైకోర్టు, వివరణాత్మక అదనపు అఫిడవిట్ అంటే ఏమిటో అర్థం కావడం లేదు. కోర్టు ధిక్కరణకు "సంబంధించిన చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ ప్రధాన న్యాయాధికారి ఇచ్చిన హామీని గౌరవిస్తూ మూడోసారి సంయమనం పాటిస్తున్నామని, లేకపోతే కమిషనర్‌ను అదుపులోకి తీసుకునే పరిస్థితి వచ్చేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలతో పాటు క్షమాపణలు తెలియజేస్తూ అఫిడవిట్‌ను జూలై 27న సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను అదే తేదీకి వాయిదా వేసింది. ప్రభుత్వ భూములు, చెరువులు తదితర ప్రభుత్వ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2024 జూలైలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి హైడ్రా నగరంలోని పలు ఆక్రమణల తొలగింపు, అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలను కొనసాగిస్తోంది.

# పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

ముడిపడిన అత్యంత సున్నితమైన సమస్య అని ప్రధాని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పలు కఠిన చర్యలు చేపట్టిందని, ఈ కేసులో బాధ్యులైన వారిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. పేపర్ లీక్ కారణంగా ఏ విద్యార్థి విద్యా సంవత్సరం నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అత్యవసరంగా రీ–టెస్ట్ నిర్వహించిందని ప్రధాని చెప్పారు. అన్ని వనరులను సమీకరించి 22 లక్షల మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. జూలై 19న రీ–టెస్ట్ ఫలితాలు విడుదలయ్యాయని, దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి సానుకూల స్పందన లభించిందని పేర్కొన్నారు. పేపర్ లీక్‌లపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలతో ప్రభుత్వం సంతృప్తి చెందడం లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై వేగంగా విచారణ జరిపి శిక్షలు అమలు చేసేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని తెలిపారు. ఆ కోర్టులు ప్రస్తుతం పనిచేస్తున్నాయని వెల్లడించారు. కొత్త చట్టం అమల్లోకి వస్తే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత మరింత బలోపేతం అవుతాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ప్రజానావ, హైదరాబాద్:** ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నీట్ పేపర్ లీక్ వ్యతిరేక ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. విద్యార్థులపై పోలీసులు చేసిన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. 25 రోజులుగా విద్యార్థులు పార్టీలకు అతీతంగా న్యాయం కోసం పోరాడుతున్నారని అన్నారు. వారిపై కేసులు నమోదు చేయకుండా వెంటనే ఉపసంహరించుకోవాలని, నీట్ బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉద్యోగాల హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించిన కేటీఆర్, యువతకు ఉపాధి కల్పించాల్సింది పోయి పేపర్ లీకుల పాలన కొనసాగుతోందని ఆరోపించారు. నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడంపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా అందరూ స్పందించాలని, యువతకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఈ ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### కొత్త నియామకాల ప్రక్రియ ప్రారంభం

ఎన్‌టీఏలో సంస్కరణలలో భాగంగా జనరల్ మేనేజర్ స్థాయి పోస్టుల భర్తీకి ఇప్పటికే ప్రకటనలు జారీ చేశారు. అదేవిధంగా యూపీఎస్‌సీ నిర్వహిస్తున్న ప్రతిభా సేతు పోర్టల్ ద్వారా 16 మంది యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించే ప్రక్రియను ప్రారంభించారు. ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన పది కీలక విభాగాల్లో మరిన్ని నియామకాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. సబ్జెక్ట్ నిపుణులు, అనువాదకుల కోసం కొత్త ఎంపిక ప్రక్రియను కూడా ప్రారంభించనున్నారు. ఈ చర్యల ద్వారా ఎన్‌టీఏ అకాడమిక్, సాంకేతిక, పరిపాలనా, పారదర్శకత ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు.



# తాగునీటి అవసరాలకు గోదావరి జలాల తరలింపు

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కీలక చర్యలు
- ఏన్కూర్ కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజానావ, ఖమ్మం: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఖమ్మం జిల్లా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం సమీపంలోని సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు రోజులుగా కొనసాగుతున్న నీటి తరలింపు ప్రక్రియను శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ మండలం రెడ్డిగూడెం సమీపంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి, ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ జిల్లాలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి జలాలను ఏన్కూర్ రెగ్యులేటర్ కు తరలించి, అక్కడి నుంచి నాగార్జునసాగర్ కాలువ ద్వారా వివిధ ప్రాజెక్టులు, చెరువులకు విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇందులో ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి దిగువ ప్రాంతాలకు నాగార్జునసాగర్ కాలువ ద్వారా 1,000 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా, ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలోని లంకాసాగర్ ప్రాజెక్టు వరకు చేరుతుందని తెలిపారు. అలాగే పైభాగ ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నట్లు, అందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు, మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోంది

- పరీక్షల నిర్వహణ చేతగాని ప్రధాని మోడీ రాజీనామా చేయాలి
- తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకుల డిమాండ్
- నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా ఉస్మానియా యూనివర్సిటీలో సంఘీభావ ర్యాలీ

ప్రజానావ, హైదరాబాద్: కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్తూ ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి తొలగించి పేపర్ లీకేజీ కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం – కందుల మధు

మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు మండిపడ్డారు. సంఘటనకు బాధ్యత గా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ చేతకాని కేంద్రం వైఖరి కారణంగా...విద్యార్థులు చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై మావోయిస్టులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడి గుడి లో చోరీ జరిగిన, ప్రశ్నాపత్రాలు లీకైన మోడీ పట్టించుకోవటం లేదన్నారు. చేతకాని ఈ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని కందుల మధు డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు న్యాయం చేయకపోతే యుద్ధం తప్పదు – బొడ్డుపల్లి లింగం

దేశం లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా మారిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు బొడ్డుపల్లి లింగం విమర్శించారు. 2024 లో కూడా ఎన్టీఏ, యూజీసీ లు నిర్వహించిన పరీక్షలు లీకయ్యాయని గుర్తు చేశారు. పేపర్లు లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా విద్యార్థులు ధర్నా చేస్తుంటే వాళ్లను ఇష్టానుసారంగా కొడతారా అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను బర్త్ రఫ్ చేసి.. భవిష్యత్ లో జరిగే పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు కేంద్రం భరోసా కల్పించాల్సిన అవసరముందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం పై యుద్ధం తప్పదని బొడ్డుపల్లి లింగం హెచ్చరించారు.

## బాధ్యత విస్మరించిన కేంద్రం: అశోక్ యాదవ్

పరీక్షల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు అశోక్ యాదవ్ అన్నారు. మోడీ ప్రభుత్వ ఘనకార్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా 21 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తప్పిదాలను ప్రశ్నిస్తే...ప్రశ్నించిన వాళ్లను కట్టడి చేస్తున్నారని విమర్శించారు. జరిగిన తప్పిదాలకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని కోరారు. ర్యాలీలో గుమ్మడి క్రాంతి, సీహెచ్ భగత్ యాదవ్, కొప్పుల అర్జున్, రాజ్ కుమార్ , కశ్యప్ యాదవ్, సాయి నేత, అకిల్ రెడ్డి, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- సీఐటీయూ -పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ డిమాండ్

ప్రజానావ, సిరిసిల్ల : రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు రేవంతన్న కానుకగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలను సిరిసిల్లలో ఉత్పత్తి చేయించడం జరుగుతుందని, నేతన్నల వద్ద నుండి గత సంవత్సరం కొనుగోలు చేసిన చీరల డబ్బులు ఇప్పటివరకు కేవలం 60 శాతం కూడా ఇవ్వలేదని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ అన్నారు. ఈ సంవత్సరం ఉత్పత్తి చేస్తున్న చీరలకు ఇంత వరకు ఒక రూపాయి కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. దాదాపుగా 200 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వం నుండి రావలసి ఉందినీ ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ప్రభుత్వం వద్ద ఆగిపోవడం వలన మ్యాక్స్ సంఘాల సభ్యులు తీవ్రంగా ఆర్థికంగా ఇబ్బందుల గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బూర శ్రీనివాస్, సామల జగన్, రాపెల్లి శ్రీహరి, ఒడ్డేపల్లి కిషన్, బింగి సంపత్, సామనపల్లి ప్రభాకర్, సందుపట్ల పోచమల్లు, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఓటరు జాబితా సమగ్ర సవరణ పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం
- ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలని సూచన




ప్రజానావ, మెదక్: ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్‌లో మెదక్ నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, సూపర్ వైజర్లు, బీఎల్‌వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ జిల్లాలో దాదాపు 97 శాతం పూర్తైందని, మిగిలిన ప్రక్రియను నిర్ణీత గడువుకంటే ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. మండలాల వారీగా మెదక్‌లో 96 శాతం, పాపన్నపేటలో 95 శాతం, శంకరంపేటలో 100 శాతం, రామాయంపేటలో 97 శాతం, హవేలీ ఘన్‌పూర్‌లో 98 శాతం, నిజాంపేటలో 96 శాతం, నార్సింగ్‌లో 99 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని పేర్కొంటూ, మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోల నుంచి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సేకరించాలని, ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే బీఎల్ఏలు, కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ పూర్తికాని జాబితాలను బీఎల్ఏలకు అందజేసి వారిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు గఫార్, మెదక్ డివిజన్‌కు చెందిన మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఎన్నికలప్పుడే వార్డులు గుర్తుకొస్తాయా?

**వార్డుల కమిటీల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ధ్వజం**



ప్రజానావ, సిరిసిల్ల : స్థానిక సంస్థల ఎన్నికలు రాగానే బీఆర్ఎస్ నాయకుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు వార్డులు గుర్తుకొస్తున్నయని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర దేవరాజు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని 29, 30, 32 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు కమిటీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లో ఉండే నాయకుడు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ గతం స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో వారంలో రెండు రోజులు సిరిసిల్లలోనే ఉండి ప్రజల సమస్యలు తీరుస్తాను అని కేటీఆర్ ఇచ్చిన హామీని ఇప్పుడు విస్మరించారని మండిపడ్డారు.

## స్థానిక నాయకుడికే ప్రాధాన్యం

సిరిసిల్ల పట్టణంలో దాదాపు లక్ష ఓట్లు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో మన సమస్యలు తెలిసిన స్థానిక నాయకుడినే ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని కోరారు. శాసనసభ్యుడిగా గెలిచి హైదరాబాద్‌లో నివాసముండే నాయకుడు మనకు అవసరమా? ప్రజలకు ఏదైనా కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలి? అని ప్రశ్నించిన ఆయన, నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ, సమస్యలపై తక్షణమే స్పందించే వ్యక్తికి రాబోయే ఎన్నికల్లో ఓటేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం, నాయకులు బూట్ల నవీన్, భీమవరం శ్రీనివాస్, దుంపేటి రాకేష్, బచ్చు ప్రసాద్, గజ్జెల అశోక్, గుడిసేటి బాలరాజు, సదుల గంగరాజు, మోర ప్రసాద్, కైరంకొండ రాహుల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్




ప్రజానావ, సిరిసిల్ల : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నిరసనగా ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2026 వరకు మొత్తం 142 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ)ని వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ విద్యా సంస్థల బంద్ విజయవంతం కు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అంగురి రంజిత్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జశ్వంత్, సాయితేజ, రాకేష్, హరీష్, వివేక్, స్నేహిత, సంజన, హరిణి, విద్య, మని, ప్రదీప్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం వేయిస్తంభాల ఆలయంలో వరుణ జపం

- మూడు రోజుల త్రయాహ్నిక దీక్షలో భాగంగా ప్రత్యేక పూజలు
- నేడు శతఘటాభిషేకం, రేపు వరుణ రుద్ర హోమం



ప్రజానావ, హనుమకొండ: సకాలంలో వర్షాలు కురిసి ప్రజలకు తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల ఆలయంలో ప్రత్యేక వరుణ జపం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాఖ కమిషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు ఆలయంలో మూడు రోజులపాటు త్రయాహ్నిక దీక్షను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీక్షలో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయ నాట్య మండపంలో గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, అంకురారోపణ, సకల దేవతల ఆహ్వానం, కలశస్థాపన, జ్యోతి ప్రజ్వలన తదితర కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించినట్లు తెలి పారు. లోకకల్యాణం, సమస్త మానవాళి శ్రేయస్సు, సర్వజీవరాశుల సంక్షేమం కోసం సకాలంలో వర్షాలు కురవాలని, తాగునీరు, సాగునీటి అవసరాలు తీరేలా జలాశయాలు నిండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ పర్యవేక్షణలో వేదపండితులు గంగు మణికంఠ శర్మ, పానుగంటి సాయి తేజ శ్రీ వాస్తవ, ప్రణవ్, కాశి లింగాచారి ఆగమోక్తంగా ఋష్యశృంగ పారాయణం, వరుణ జపం నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా నేడు ఉదయం 7 గంటల నుంచి శతఘటాభిషేకం, రేపు వరుణ రుద్ర హోమం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం

**ఫ్లయింగ్ బోర్డర్ కన్‌సెల్టెన్సీపై ఫిర్యాదు**

ప్రజానావ, హైదరాబాద్ : విదేశాల్లో ఉద్యోగాల పేరిట భార్యాభర్తలు పలువురిని మోసం చేశారు. తమను మోసం చేశారంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. విజయవాడకు చెందిన సౌజన్య, శ్రీనివాస్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ సీసీఎస్లో ఫిర్యాదు చేశారు. బేగంపేటలో ఫ్లయింగ్ బోర్డర్ కన్‌స్టలెన్సీ ఏర్పాటు చేసి నిరుద్యోగులను టార్గెట్ చేశారని బాధితులు ఆరోపించారు. ఒక్కొక్కరి నుంచి రూ.4లక్షల నుంచి రూ.14లక్షల వరకు వసూలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2వేల మంది వరకు బాధితులు ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే తరహాసులో గతవారం విజయవాడలో వారిద్దరూ అరెస్టయ్యారని.. బెయిల్‌పై వచ్చి యువతను మోసం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

# సిద్దిపేట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పెండింగ్ పనులపై అధికారులతో హరీష్‌రావు సమీక్ష
- ఖాళీ పోస్టుల భర్తీతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన



ప్రజానావ, సిద్దిపేట: సిద్దిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. సిద్దిపేట వంటి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో నాలుగు అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్క ఏఈ మాత్రమే విధులు నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు. ఈ అంశంపై పబ్లిక్ హెల్త్ ఈఎన్సీతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే అదనపు అసిస్టెంట్ ఇంజనీర్లను నియమించాలని కోరారు. అలాగే పట్టణంలో ఒక్క సానిటరీ ఇన్‌స్పెక్టర్ మాత్రమే ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నర్సాపూర్, ఎర్రచెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ఎల్లమ్మగుడి, విక్టరీ చౌరస్తా, నర్సాపూర్ జంక్షన్‌ల అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోమటి చెరువు ప్రవేశ ద్వారం, పార్కు, చెరువు పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న నాలుగు తాగునీటి ట్యాంకుల పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్లు, డీఈలు, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాం

- మాచనపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు
- వృద్ధులు, చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ



ప్రజానావ, జమ్మికుంట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులు, చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ కేటీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోలేవేన ఎర్రయ్య, బొజ్జం తిరుపతిరెడ్డి, వేల్పుల శ్రీకాంత్, ఈర్ల రవి, మర్రిపల్లి రాజయ్య, ఏజ్జ తిరుపతి, ఈరవేన రమేష్, కానవేన నాగరాజు, బొజ్జం రవీందర్‌రెడ్డి, కశవోజ్జ గోపాల్, పోల్సాని లింగారావు, ఉమ్మడి రవి, కొడారి సతీష్, గాజుల సంపత్, గుర్రం రామ్‌రెడ్డి, పింగిలి సత్తిరెడ్డి, సముద్రాల సంపత్, పోల్సాని తిరుపతిరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బొద్దింకలను తేలికగా తీసుకోరాదు!

దేశంలో ఇప్పుడు కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక వలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు.

దేశంలో ఏ ఆందోళన జరిగినా దాని వెనక రాజకీయాలు ఉన్నాయని ఆరోపించడం పాలకులకు అలవాటుగా మారింది. అంతే తప్ప ఆ ఆందోళనల వెనక ఉన్న సత్యాలను గుర్తించడం లేదు. ఆక్రందనలను వినడం లేదు. ఆందోళనల వెనక ఉన్న సమస్యలను గుర్తించడం లేదు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలు ఎవరు పాలకులుగా ఉన్నా జరుగుతున్నది ఇదే. రాష్ట్రాల్లో డా ఇదే తరహా పాలనను కొనసాగిస్తున్నారు. దేశంలో ఇప్పుడు కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక వలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు. బొద్దింకలు ఎవరన్నదాని పై ఆరా తీసి, వారి వెనక పాకిస్థాన్, అమెరికా, కాంగ్రెస్, ఆప్ ఉందన్న ఆరోపణలను ముందుసి, సమస్యలను పక్కన పెడుతున్నారు. కానీ బొద్దింకల వెనక ఆక్రోశం ఉంది. ఆందోళన ఉంది. ఆవేదనా ఉంది. దీనిని అర్థం చేసుకోవడంలో, పరిష్కరించడంలో పాలకులు ఏళ్లుగా విఫలం అవుతున్నారు. ఎల్‌నినో వస్తే నీటి కరువు లేకుండా చేసుకునే ఆలోచనలు కూడా పాలకులల వద్దలేదు. జలవ నరులను శాశ్వతంగా ఉపయోగించుకునే ప్రణాళికలు లేవంటే వీరిని ఏమనాలి. అందు ఇవన్నీ కలగలిపిన నిరసనలే ఢిల్లీలో బొద్దింకల ఆందోళనలకు ప్రతిరూపంగా చూడాలి. దేశాంలో నిరాశా, నిస్పృహలో ఉన్న యువత వేదిక కోసం చూస్తోంది. బొదింకల గుంపు వెనకాల ఉండి తమ ఆందోళనల ఆజ్యాన్ని పోశారు. అంతే తప్ప వీటి వెనక ఎవరున్నారన్నది వారికి అవసరం లేదు. బిజెపి 12 ఏళ్ల పాల నలో పేరుకుపోతున్న అనేకానేక సమస్యలపై యువతలో దాగివున్న ఆగ్రహం పెల్లుబికింది. అంతకుముందు యూపిఎ పదేళ్ల పాలన లోనూ ఇలాంటి కోపమే యువతలో ఆవహించింది. దానిని బిజెపి క్యాష్ చేసుకుని అధికారానికి వచ్చింది. అధికారంలో ఉన్న వారు సమస్యలను గుర్తెరిగి పరిష్కరించడం అలవాటు చేసుకోవడం లేదు. ఎసి గదుల్లో ర్చుని పోలీసులు ఇచ్చిన నివేదికలను ముందేసుకుని చేస్తున్న చర్చ కారణంగా ప్రజల మనస్సులను తెలుసుకోలేక పోతు న్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నాయి. విద్య, వైద్యం ఖరీదైనది గా మారింది. ఆస్పత్రులు మాఫియాగా మారాయి. ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు లక్షల్లో ఫీజులు గుంజు తున్నాయి. నిరుద్యోగం ఏటిడు పెరుగుతోంది. అలాగే రూపాయి విలువ పడిపోతోంది. ఇవన్నీ కూడా తక్షణం పరిష్కరించాల్సిన సమ స్యలు. పాలకులు అన్నవారికి ఇవే ముఖ్యం కావాలి. కానీ సమస్య లను గుర్తించకుండా, వీటిపై ఎక్కడా మోడీ ప్రభుత్వం ఫోకస్ పెట్టిన దాఖలాలు లేవు. నాయకులు జీతాలు పెరిగాయి. అలా అనడం కన్నా పెంచేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల జీతాలు, భత్యాలను ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు. కార్లు, విమాన ప్రయాణాలు అన్నీ ప్రజల డబ్బుతోనే ఎంజాయ్ చేస్తున్నారు. అధికారంలోకి రాగా నే కోట్లు వెచ్చించి బంగళాలు కట్టుకుంటున్నారు. ప్రాజెకట్‌ఉల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారు. కవ్రూషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ వీటివల్ల ప్రజలకు మిగిలింది సున్నా. తెలివి ఉండి కాస్తా చదువుకున్న వారంతా విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇక్కడే ఉన్నవారు తిండికి లేక, ఉద్యోగం రాక, కూలీ దొరక్క అల్లాడిపోతున్నారు. చదువుకున్న వారి పరిస్తితి మరీ దయనీయంగా ఉంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర వాత పెద్ద ఎత్తున పరిశ్రలమ స్థాపన లాంటివి జరగడం లేదు. ఉన్న పరిశ్ర మలను మూసేస్తున్నారు. ఇలాంటి వన్నీ కూడా నిరుద్యోగ, చదువుకున్న యువతలో అసహనం పెంచుతోంది. సర్ ప్రక్రియ లాంటిదే తీసుకుంటే చాలా క్లిష్టంగా ఉంది. చదువుకున్న వారే ఈ ప్రక్రియలో పాల్గొనడం కష్టం గా ఉంది. దేశంలో మోసాలు, దగాలు, రకరకాల ఆన్‌లైన్ మోసాలు పెరిగాయి. చట్టాలు ఉన్నా, ఉన్నవాడి చుట్టం గా మారాయి. ప్రధాని మోడీ ప్రజలతో మమేకం అయి వుంటే ఇవన్నీ తెలి సేవి. కానీ మోడీ పార్లమెంటుకు రావడం తక్కువే. అక్కడ చర్చలో పాల్గొనడం డా తక్కువే. గతంలో లాగా ఇప్పుడు పార్లమెంటులో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ ధోరణులను వ్యతిరే కించే వారంతా రోడ్డెక్కుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ కావచ్చు, అర్జెంటీనా కావచ్చు... ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. సమస్య చిన్నదే అని మనం అనుకుంటే సరిపోదని గుర్తించాలి. ఎందుకంటే అంతరాంతరాల్లో దాగివున్న ఆందోళనలకు, ఆగ్రహానికి ప్రతిరూపమే కాక్రోచ్ ఉద్యమం. గనులు, భూములు, ఫ్యాక్టరీల వూద ఆధిపత్యం ఉన్న వాళ్లంతా అధికారంలో ఉంటున్నారు. ఆ సంపదపై ఆధిపత్యాన్ని కొనసా గించటానికి అధికారం అడ్డం పెట్టుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో సోషల్ మీడియా ప్రజాగ్రహాన్ని కొంతమేరకు కదిలించేలా చేయగలు గుతోంది. కోట్లాది గొంతుకలను ఏకం చేస్తోంది. 2011 నాటి అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం, శ్రీలంకలో ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా సాగిన నిరసనలు, బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలు, నేపాల్‌లో తిరుగు బాటు, కెన్యాలో జెన్‌జీ ఉద్యమం లాంటివన్నీ సోషల్ వూడియానే అధికంగా ఉపయోగించుకున్నాయి. పాలకుల అపసవ్య విధానాలపై ప్రశ్నలు తలెత్త గానే స్పందించి ఉంటే సమస్యలు రావు. బొద్దింకలు ఎన్ని మందుల కొట్టినా, పుట్టుకుని వస్తూనే ఉంటాయి. పరిష్కారం చూపనంతవరకు సమస్యలు పుడుతంటాయి. యువత పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటుంది. పాలకుల ఆలోచనా విధానం మారాలి. దేశం కోసం అసవర మైన పనులనే చేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మాటలతో ఎంతోకాలం మభ్య పెట్టలేమని గుర్తిస్తే, బొద్దింకల బాధా ఉండదు.

పాలకుల అపసవ్య విధా నాలపై ప్రశ్నలు తలెత్తగానే స్పందించి ఉంటే సమస్యలురావు. బొద్దింకలు ఎన్ని మందుల కొట్టినా, పుట్టుకుని వస్తూనే ఉంటాయి. పరిష్కారం చూపనంతవరకు సమస్యలు పుడుతంటాయి. యువత పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటుంది. పాలకుల ఆలోచనా విధానం మారాలి. దేశం కోసం అసవర మైన పనులనే చేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మాటలతో ఎంతోకాలం మభ్య పెట్టలేమని గుర్తిస్తే, బొద్దింకల బాధా ఉండదు.

EDITORIAL




## యువత భవిష్యత్తును దోచుకుంటున్న పాలకులపై ఉద్యమిద్దాం

**ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** యువత భవిష్యత్తు ను దోచుకుంటున్న పాలకులపై పోరాడాలని, కేంద్రంలోని బీజేపీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదకరమని ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తిలోని సీపీఐ కార్యాలయంలో ఎఐవైఎఫ్ వనపర్తి జిల్లా 3వ మహాసభలు మహేష్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీలో జాప్యం, వలసల వల్ల యువత తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. 'నీట్' నిర్వహణ లోపాలను సవరించి విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అడ్డుకో వాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు మాట్లాడుతూ.. యువత సైద్ధాంతిక అవగాహనతో ప్రజా సమస్యలపై ఉద్యమించా లన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ. కూతుబ్, సురేష్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు

- బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు వేగవంతం చేయాలి
- రెడ్‌జోన్ ప్రాంతాల గుర్తింపు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆదేశాలు



**ప్రజానావ, ఖమ్మం:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు–భవనాల శాఖ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించారు. సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదికను పరిశీలించిన కలెక్టర్, జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత శాఖల సమన్వయంతో నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ శాఖ సమర్పించిన ప్రమాదాల గణాంకాలను పరిశీలించిన ఆయన, బ్లాక్‌స్పాట్లను గుర్తించి చర్యలు చేపట్టినప్పటికీ ఇప్పటికీ జిల్లాలో దాదాపు ప్రతిరోజూ ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేసే చర్యలు కూడా చేపట్టాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి హెచ్చరిక వెళ్లేలా కఠినంగా వ్యవహరించాలని పోలీసు శాఖకు ఆదేశించారు. బెల్ట్‌షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ఖమ్మం కార్పొరేషన్‌తో పాటు కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు సంబంధించి రెడ్‌జోన్, నో–వెండింగ్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతిం చరాదని ఆదేశించారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణాల్లో రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారు లకు సూచించారు. అలాగే మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్ వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్‌ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్‌ఏడీ డీఆర్‌ఎంఎస్ హరిబాబు, పోలీసు, రోడ్లు–భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో రాజన్నగూడెం – మోత్కూరు రోడ్డు పనులు పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలు
- నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రమాదాలకు చెక్ పెట్టాలని సూచన



**ప్రజానావ, మోత్కూరు:** రాజన్నగూడెం–మోత్కూరు రహదారి నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలో అధ్వానంగా మారిన రాజన్నగూడెం–మోత్కూరు రహదారిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్యతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. తాను గతంలో ఎంపీగా ఉన్న సమయం లో ఈ రహదారికి మంజూరు తీసుకొచ్చానని, ఇప్పటికీ పనులు పూర్తికాకపోవడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ నెల 28 నుంచి పనులు ప్రారంభించి నెల రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జ్యోతిరావు పూలే చౌరస్తా నుంచి ముశిపట్ల మీదుగా దత్తప్ప గూడెం వరకు డబుల్ రోడ్డును, రహీంఖాన్‌పేట నుంచి కూర్పెల్ల మీదుగా రాఘవాపురం వరకు ఆరు కిలోమీటర్ల బీటీ రహదారిని డబుల్ రోడ్డుగా నాణ్యతతో అభివృద్ధి చేయాలని సూచించారు. మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా నుంచి అనాజిపురం వైపు వెళ్లే రహదారి విస్తరణకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి పనులకు అవసరమైన రూ.1 నుంచి రూ.2 కోట్ల వరకు నిధుల చెల్లింపులో తాను 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే నలుగురు, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఎలాంటి జాప్యానికి తావు లేకుండా కాంట్రాక్టర్లు పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో నిర్మాణ పనులు చేపట్టేం దుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ముందుగా రోలిం గ్ పనులు పూర్తి చేసి అనంతరం బీటీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. ప్రతిరోజూ పనులను పర్యవే క్షిస్తూ గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారు లదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల–రాములు, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ–నర్సింహా, కారుపోతుల వెంకన్నగౌడ్, మెంట రమణ–నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, పీసీసీ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగంధర్, వివిధ గ్రామాల సర్పంచులు మునుకుంట్ల నీలకంతం, జిట్టా సైదులు, పైళ్ల నర్సిరెడ్డి, బండ రమ విజయ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరాసానపల్లి సందీప్, ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, నాయకులు షాకీర్ రమేష్, ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ. సరిత, డీఈ సురేందర్, ఏఈ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యం

**కోయిలకొండపోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డీ.జానకి**

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. శుక్రవారం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ... స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద గా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారుల భద్ర తకు ప్రాధాన్యమిస్తూ పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కోయిలకొండ ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## 65 లక్షల విలువైన 236 ఫోన్ల అందజేత

- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుల చెంతకు మొబైల్స్

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** బాధితులు పోగొ ట్టుకున్న, చోరీకి గురైన రూ.65 లక్షల విలువైన 236మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి శుక్రవారం బాధితులకు అందజేశారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'మొబైల్ రికవరీ మేళా'లో ఎస్పీ సునీతారెడ్డి పాల్గొని ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సిసిఎస్ సీఐ అశోక్ కుమార్ నేతృత్వంలో 3 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి నెల రోజుల్లో ఈ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సాంకేతికతను ఉపయోగించి ఈ ఏడాది మొత్తం 500 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించామన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే ceir.gov.in పోర్టల్‌లో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు గిరిబాబు, బాలాజీ నాయక్, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళన వేగవంతం

- జిల్లాలో 92.69 శాతం డిజిటలైజేషన్ పూర్తి
- పారదర్శకంగా, తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజానావ, సూర్యాపేట:** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా (ఎస్ఐఆర్) ప్రక్షాళన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. పారదర్శకంగా, తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయం తో పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా డిజిటలైజేషన్ పురోగతిపై విడుదల చేసిన ప్రకటనలో జిల్లాలోని మొత్తం 10,08,252 మంది ఓటర్లలో ఇప్పటివరకు 9,34,581 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తైం దని, ఇది మొత్తం ప్రక్రియలో 92.69 శాతానికి సమా నమని తెలిపారు. మిగిలిన 73,671 మంది ఓటర్ల వివరాలను కూడా త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లాలోని 1,205 పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరు వివరాలను ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, శాశ్వతంగా నివాసం మార్చుకున్న వారి వివరాల సవరణ, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదైన వారిని గుర్తించి వారి ఎంపిక మేరకు ఒకే చోట ఓటు నమోదు చేసే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవా లని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ ద్వారా ఓటరు జాబితాలో తప్పులు, డూప్లికేట్ నమోదులకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజీపై బీఆర్‌ఎస్ నిరసన

- మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ చిట్టి రాజుల నరసింహ




**ప్రజానావ ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రేవల్లి సోషల్ మీడియా కన్వీనర్ చిట్టి రాజుల నరసింహ పాల్గొని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను తీవ్రంగా విస్మరిస్తున్నాయని ఆయన విమర్శించారు. విద్యావ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తేవడంలో విఫలమైనందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో యువత తమ ఓటు హక్కుతో ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని, కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పేపర్ లీకేజీలకు తావుండదని పేర్కొన్నారు. శాంతియుత నిరసన తెలిపే విద్యార్థుల హక్కులను కాలరాయడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని, యువత పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని చిట్టి రాజుల నరసింహ స్పష్టం చేశారు.

# నాగర్‌కర్నూల్‌లో భారత్ బంద్ సక్సెస్

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఏఐఎస్ ఎఫ్, సెస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ జాతీయ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారత్ బంద్ విజయవంతమైంది. శుక్రవారం జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. అనంతరం నాయకులు భారీ ర్యాలీ, నిరసన సభ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ప్రేమ్ కుమార్, తారా సింగ్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షల్లో వరుసగా వెలుగు చూస్తున్న పేపర్ లీకేజీలు, అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. విద్యా వ్యవస్థను ప్రైవేటీకరించే విధానాలను విడనాడి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** తెలంగా ణ తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రాణాలు, భవిష్యత్తును పణంగా పెట్టి పోరాడిన నిజమైన ఉద్యమకారులకు సముచిత గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ, వనపర్తి జిల్లా టీజేఏస్ అధ్యక్షుడు మా. ఖాదర్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్‌కు వినతిపత్రంలో వనపర్తి జిల్లాకు చెందిన ఉద్యమ కారుల జాబితాను సమర్పించారు. గత ప్రభుత్వంలో తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించక అనేకమంది నిరుద్యో గంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని పేర్కొన్నా రు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి నిజమైన ఉద్యమ కారులను గుర్తించే చర్యలు చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలి పారు. రాజకీయాలకు అతీతంగా, నిష్పాక్షికంగా సేకరించిన ప్రతి అర్హులైన ఉద్యమకారుడికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ కన్వీనర్ డాక్టర్ టి. గాంధీ, అక్కిల బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేటిలో పడి డ్రైవర్ మృతి

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ప్రమాదవశాత్తు కోనేటిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గోపాల్‌పేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఎండి. నజీర్ (43) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కోనేటి వద్దకు వెళ్లిన ఆయన ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. గమనించిన బంధువులు వెతకగా నీటిలో నజీర్ మృతదేహం లభ్యమైంది. మృతుని మేనల్లుడు ఎండి. మహమూద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శశిధర్ తెలిపారు.



# సింగరేణిలో ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకుంటాం

- ఆదాని, అంబానీల రూపంలో ప్రభుత్వ రంగ సంస్థను దెబ్బతీసే కుట్ర: కూనంనేని
- 31 డిమాండ్ల సాధన కోసం సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపు

**ప్రజానావ, రామగుండం:** సింగరేణిలో ఆదాని, అంబానీల రూపంలో ప్రైవేటు శక్తులను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగ సంస్థను బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. గోదావరిఖని జీఎం ఆఫీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన సింగరేణి కార్మికుల కవాతుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎనభై ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటీయూసీతో అనుబంధంగా కొనసాగడం కార్మిక వర్గానికి గర్వకారణమని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఎంఎండీఆర్ చట్టం కారణంగానే సింగరేణికి కొత్త బొగ్గు గనులు రాకుండా పోయాయని ఆరోపించారు. ఆ చట్టానికి అప్పటి టీఆర్ఎస్ ఎంపీలు, కవిత తదితరులు మద్దతుగా ఓటు వేశారని పేర్కొంటూ, అలాంటి నాయకులు నేడు కార్మికుల సంక్షేమం, ఏఐటీయూసీ గురించి మాట్లాడే అర్హత కోల్పోయారని విమర్శించారు. గోదావరిఖనిలో చేపట్టిన కార్మికుల కవాతు కార్మిక వర్గ ఐక్యతకు నిదర్శనంగా నిలవాలని పిలుపునిచ్చిన ఆయన, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే సింగరేణికి కొత్త గనులు మంజూరు కావడం లేదని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని, ఈ నెల 28న యాజమాన్యంతో చర్చలు జరగనున్నాయని తెలిపారు. చర్చలు విఫలమైతే ఆర్ఎల్‌సీ నుంచి ఫెయిల్యూర్ రిపోర్ట్ తీసుకుని ఆగస్టు 15 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ పోరాటాన్ని విజయవంతం చేసేందుకు కార్మికులంతా సంఘటితంగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రసంగించారు. నాయకులు వై.వి.రావు, వీరభద్రం, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, బాజీ సైదా, గంధం సాంబశివరావు, మందల రాంచంద్రారెడ్డి, సీపీఐ నాయకులు గౌతం గోవర్ధన్, కే. కనకరాజ్, కార్పొరేటర్ సూర్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎం.ఏ. గౌస్, వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు కన్నం లక్ష్మీ నారాయణ, క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆర్జీ–1 బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను ఆహ్వానం పలికారు. అంతకుముందు అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్‌రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుంచి ప్రదర్శనగా జీఎం కాలనీ గ్రౌండ్‌కు చేరుకున్నారు. కవాతులో ఆర్జీ–1, ఆర్జీ–2, ఆర్జీ–3 బ్రాంచ్‌ల ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు కళాకారులు ఎజ్జ రాజయ్య, చీకటి అంజన్న, వై. లెనిన్ కార్మిక గేయాలు ఆలపించి కార్మికుల్లో ఉత్తేజాన్ని నింపారు.

Singareni news

# సింగరేణి ఉద్యోగుల వారసులకు ప్రత్యేక కోటా దరఖాస్తుల ఆహ్వానం

- సిమ్స్ మెడికల్ కళాశాలలో ఏడు ఎంబీబీఎస్ సీట్లు
- ఆగస్టు 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హెచ్‌ఆర్‌డీ సూచన



**ప్రజానావ, నస్పూర్:** రామగుండంలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) మెడికల్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి సింగరేణి ఉద్యోగులు, అధికారుల వారసుల కోసం ప్రత్యేక కోటా కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఆర్‌డీ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏడు ఎంబీబీఎస్ సీట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో అర్హత సాధించిన సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ ప్రత్యేక కోటా కింద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సీట్ల కేటాయింపు పూర్తిగా మెరిట్ ఆధారంగానే ఉంటుందని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు సంబంధిత గనులు లేదా విభాగాల హెచ్‌వోడీల ద్వారా ఎస్‌ఏపీలో ప్రత్యేకంగా రూపొందించిన కోడ్‌ను అనుసరించి ఉద్యోగ వివరాలు, నీట్ ర్యాంక్ కార్డు తదితర పూర్తి సమాచారంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. [gm_hrd@ scclmines.com] (mailto:gm_hrd @scclmines.com) లేదా [hrd_crp@scclmines.com] (mailto:hrd_crp@scclmines. com) ఈ–మెయిల్ ఐడీలకు ఆగస్టు 5లోగా దరఖాస్తులను పంపిం చాలని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగులు, అధికారుల వారసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళన

**కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**

**నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నేతల అరెస్ట్**

**ప్రజానావ, కరీంనగర్:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్రమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదే అంశంపై కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.



# ఎస్ఐఆర్ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

- అర్హులైన ప్రతి ఓటరికి జాబితాలో చోటు కల్పించాలి
- ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ డా. సత్య శారద ఆదేశం

**ప్రజానావ, వరంగల్ :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎల్‌బీ నగర్, చార్‌బౌలి ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇంటింటి ఓటరు సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆమె, ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను సమీక్షించారు. సర్వే పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా ఇంటింటి సర్వేను క్షుణ్ణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై.వి. గణేష్, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, సంబంధిత రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలి

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే రీ సర్వే లక్ష్యం
- విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశం



**ప్రజానావ, బెల్లంపల్లి:** జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. నెన్నల్ మండలంలోని చిన్న వెంకటాపూర్ గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలోని ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించడం ద్వారా యాజమాన్యంపై స్పష్టత ఏర్పడటంతో పాటు ప్రభుత్వ భూములను ఖచ్చితంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పట్టా ఉండి మోకాలో నమోదు కాని భూములు, మోకాలో ఉండి పట్టా లేని భూముల అంశాలను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీ సర్వే అనంతరం సమగ్ర మ్యాపింగ్ నిర్వహించడం ద్వారా భవిష్యత్‌లో తలెత్తే భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు. కబ్జాదారుల జాబితా సిద్ధం చేసి, పట్టా భూముల సర్వే పూర్తయ్యాక రికార్డుల ఆధారంగా సర్వే నెంబర్ల ప్రకారం హద్దులను ఖరారు చేస్తామని వెల్లడించారు. పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో మరో సర్వే నెంబరు ఉన్న భూముల విషయంలో మ్యాపింగ్ ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని, మ్యాపింగ్ పూర్తయిన తర్వాత మార్పులు చేయడం కష్టసాధ్యమవు తుందని పేర్కొన్నారు. అందువల్ల భూములకు సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే నమోదు చేసుకోవాలని భూయజమానులకు సూచించారు. సర్వేయర్లు, ప్రజల పరస్పర సహకారంతో రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి భూ సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. భూములకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డుల ఆధారంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 90 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం చిన్న వెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి సులభంగా అర్థమయ్యే విధంగా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్ ఒక ఉపాధ్యాయుడు విధులకు గైర్హాజరైనట్లు గుర్తించి, సంబంధిత అధికారుల ద్వారా షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులపై ఆరా తీశారు.

# నిజాంసాగర్ కాటేజీల చోరీ కేసు ఛేదన

- ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
- రూ.1.75 లక్షల సొత్తు స్వాధీనం
- శాస్త్రీయ దర్యాప్తుతో కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ



**ప్రజానావ, కామారెడ్డి:** నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చంపేట్ గ్రామ శివారులో గల గోల్ బంగ్లా సమీపంలోని నిర్మాణంలో ఉన్న కాటేజీల్లో జరిగిన రూ.1.75 లక్షల విలువైన చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి చోరీకి గురైన సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బాన్సువాడ గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. తిరుపయ్య వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా కాటేజీల్లో గతంలో పనిచేసిన ఇద్దరు వ్యక్తులు ఆన్‌లైన్ పందేలు, మద్యానికి బానిసలై ఉద్యోగాలు కోల్పోయినట్లు గుర్తించారు. తమను ఉద్యోగాల నుంచి తొలగించిన సంస్థపై కక్ష పెంచుకున్న నిందితులు ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి పటాన్‌చెరువు నుంచి కారులో అచ్చంపేట్ చేరుకుని కాటేజీ గది తాళాన్ని రాయితో పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు తెలిపారు. అనంతరం రెండు ఇనుప కోయు యంత్రాలు, రెండు వెల్డింగ్ యంత్రాలు, ఒక ప్రత్యేక పనిముట్ల పెట్టెతో పాటు మొత్తం రూ.1.75 లక్షల విలువైన వస్తువులను చోరీ చేసి కారులో తీసుకెళ్లినట్లు వెల్లడించారు. కాటేజీల పర్యవేక్షకుడు అందె మహేష్ ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ ఎ. తిరుపయ్య శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల ఆధారంగా విచారణ చేపట్టి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో భూపాలపల్లి జిల్లాకు చెందిన గట్టు రాకేష్ (29), ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన తమ్మినేని లక్ష్మణ్‌రావు అలియాస్ శివ (25) ఉన్నారు. నిందితుల వద్ద నుంచి రెండు ఇనుప కోయు యంత్రాలు, రెండు వెల్డింగ్ యంత్రాలు, ప్రత్యేక పనిముట్ల పెట్టె, మారుతి రిట్జ్ కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం విలువ సుమారు రూ.1.75 లక్షలు కాగా, నిందితులను న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసును శీఘ్రంగా ఛేదించిన బాన్సువాడ గ్రామీణ సీఐ ఎ. తిరుపయ్య, నిజాంసాగర్ ఎస్ఐ జె. శివకుమార్, సాంకేతిక బృందం, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.



# వేములవాడలో వేద శాస్త్ర విద్వత్ సదస్సు నాలుగో రోజు వైభవం

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిల భారత వేద–శాస్త్ర–స్మార్త–ఆగమ విద్వత్ సదస్సు, వేద–స్మార్త పరీక్షా మహోత్సవాలు నాలుగో రోజు ఆధ్యాత్మిక వైభవంగా కొనసాగాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేద పండితులు, విద్యార్థులు ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వవేద మంత్రోచ్చారణలతో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పుష్పార్చన (క్రమార్చన) నిర్వహించారు. సుమారు 170 మంది వేద విద్యార్థులు, పండితులు పాల్గొంటున్న ఈ మహోత్సవాల్లో వేద పరీక్షలను డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఈవో ఎల్. రమాదేవి, వేద పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మశ్రీ అన్నవరం ఆంజనేయ శర్మ, దేవస్థాన అధికారులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.



# పెద్దూరు పాఠశాలలో వైభవంగా బోనాల పండుగ

**ప్రజానావ, సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు ఎంపిహెచ్ఎస్ పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగను శుక్రవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి వేషధారణలో విద్యార్థినిలు, పోతురాజు వేషధారణలో అబ్బాయిలు ఈ బోనాల పండుగలో పాల్గొన్నారు. ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, చేతినిండా పంటలు పండి ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి పాటలకు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు చక్రవర్తుల రమాదేవి, ఏ ఏపీసీ చైర్ పర్సన్ తిప్పవరం సుధ, ఉపాధ్యాయ బృందం గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమ, జనగాం రాజమల్లు, ఈరబోయిన రవికుమార్, బైరి వాణిశ్రీ, నాగుల వీణ, నందాల శంకర్, గడ్డి మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

- రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**ప్రజానావ, వేములవాడ :** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎస్పీడీసీఎల్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి.. పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు, మిగతా పనుల పురోగతిని రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో తుది దశ పనులను త్వరితగతిన చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్, పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం, ఇతర పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సందర్శనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఎస్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# వేములవాడలో దళిత కౌన్సిలర్ షాపు కూల్చివేతపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆగ్రహం

- సిరిసిల్ల కలెక్టర్, ఎస్పీ, దేవాదాయ కమిషనర్‌కు నోటీసులు
- 15 రోజుల్లోగా పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశం

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో దళిత కౌన్సిలర్ షాపు కూల్చివేత ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ, 15 రోజుల్లోగా పూర్తి వివరణతో కూడిన నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వేములవాడ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్, దళిత నాయకుడు కొండ్లెపు ముత్యం నిర్వహిస్తున్న షాపును నెల రోజుల క్రితం వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం సిబ్బంది కూల్చివేశారు. అయితే తనను దళితుడిననే కారణంతో లక్ష్యంగా చేసుకుని కక్షపూరితంగా షాపును కూల్చివేశారని ముత్యం ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తనకు న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ నెల 20వ తేదీన జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలు, ఫిర్యాదుపై స్పందనను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు. ఈ పరిణామం వేములవాడలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు కమిషన్‌కు ఎలాంటి నివేదిక సమర్పిస్తారు, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది.



Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
5th and 7th Floor, Loknayak Bhawan
Khan Market, New Delhi-110003
Toll Free No. 1800 11 8888
Website: www.ncsc.nic.in

File No. APCR/IP/TG/2026/338362 Date : 24/07/2026

Notice

To,

The Commissioner/Director of Endowments
Endowments Department,
Govt. of Telangana
Email: secy_fp_fin@telangana.gov.in, endowments.telangana@gmail.com, info@endowments.com

The Collector & District Magistrate
District Rajanna Sircilla
Telangana
Email: collector-rsl@telangana.gov.in

The Superintendent of Police
District Rajanna Sircilla
Telangana
Email: spsircilla@gmail.com

Sub: Representation dated 20.07.2026 received from Shri Kondepu Muthyam S/o Shri Lakshmirajyam, R/o H.No.9-8-90/B, situated Opposite Bhimeshwara Temple, Vemualwada Town and Mandal, District Rajanna Sircilla, Telangana regarding caste abuse.

Sir/Madam,

Whereas a Complaint/information has been received by the National Commission for Scheduled Castes from Shri/Smt Kondepu Muthyam S/o Shri Lakshmirajyam, dated: 20/07/2026 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.

You are hereby requested to submit action taken report to the undersigned within 15 Days of receipt of this notice either by NCSC Portal/post/email (email : kavita.kumari@ncsc.gov.in ) or in person in the following format.

| S.No. | Date of Incident/ Thana and Brief details & nature of crime | Name & Address of Victim | Name of all Accused | Details of Action: FIR no & Date and Sections | Details of Action: No. of accused arrested & date | Details of Action: No. & date of Charge sheet Section of final report | Details of Compensation Amount given to Victim & date as per PoA Act and Rules by District Magistrate/Collector |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

Full detailed report to be given in an annexure.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

Encls: As above.

Yours faithfully

Dr. R. Stalin
Deputy Director

Copy for information :
Shri Kondepu Muthyam S/o Shri Lakshmirajyam,
R/o H.No.9-8-90/B, situated Opposite Bhimeshwara Temple,
Vemualwada Town and Mandal

# గోదాముల నిర్మాణానికి స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వేములవాడ అర్బన్ మండలం**

**తెట్టకుంట, మారుపాకలో పరిశీలన**

**ప్రజానావ, వేములవాడ:** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సహకార శాఖ నేతృత్వంలో గోదాముల నిర్మాణానికి వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం సమీపంలోని తెట్టకుంట, మారుపాకలో స్థలాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వేములవాడ అర్బన్ మండలం తెట్టకుంట, మారుపాక గ్రామంలో స్థలాలను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సహకార శాఖ నేతృత్వంలో గోదాముల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు మొదలు పెట్టి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చింతలఠాణ ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద వేములవాడ ఆర్డీఓ, తహసీల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సర్వే నంబర్, మొత్తం స్థలం విస్తీర్ణం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగతా పనులు పూర్తి చేసి.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



# నల్ల సముద్రంలో మరో భారతీయుడు బలి

- వాణిజ్య నౌకపై దాడిలో భారత నావికుడి మృతి
- మరో ఇద్దరు భారతీయులు సురక్షితం
- అంతర్జాతీయ నౌకాయానంపై దాడులను ఖండించిన భారత్

**న్యూఢిల్లీ:** నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలపై కొనసాగుతున్న దాడుల్లో మరో భారతీయుడు ప్రాణాలు కోల్పోయాడు. రష్యా ప్రాదేశిక జలాల గుండా ప్రయాణిస్తున్న ఎంవీ ఒమోర్ఫీ అనే వాణిజ్య నౌకపై జూలై 18న జరిగిన దాడిలో భారతీయ నావికుడు మరణించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. నౌకలో ఉన్న మరో ఇద్దరు భారతీయులు క్షేమంగా ఉన్నట్లు వెల్లడించింది. జూలై 18న నల్ల సముద్రంలో రష్యా ప్రాదేశిక జలాల గుండా ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగినట్లు ఎంఈఏ తెలిపింది. నౌకలో మొత్తం 10 మంది సిబ్బంది ఉండగా, వారిలో ముగ్గురు భారతీయులు ఉన్నారని పేర్కొంది. అందులో ఒకరు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోగా, మిగిలిన ఇద్దరూ సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. మరణించిన భారతీయుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కేంద్ర ప్రభుత్వం, రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఇప్పటికే అక్కడి అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపింది. బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని అమాయక నావికుల ప్రాణాలకు ముప్పు కలిగించే దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. సముద్ర మార్గాల్లో నౌకాయాన స్వేచ్ఛ, అంతర్జాతీయ వాణిజ్య భద్రతకు పెరుగుతున్న ముప్పు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

# సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలి

### క్యాబినేట్ భేటీలో మంత్రులకు మోడీ సూచన

**న్యూఢిల్లీ :** యువతకు మరింతగా చేరువయ్యేందుకు ఒంద్ర మంత్రులు ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం క్యాబినేట్ సమావేశం సందర్భంగా మంత్రులకు ఈ మేరకు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎంత మంది యాక్టివ్‌గా ఉంటున్నారని ప్రధాని మోదీ మంత్రులను ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో యువత ఎక్కువ సమయం సోషల్ మీడియాలోనే ఉంటున్నట్టు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం సోషల్ మీడియా వేదికల్లో యువతకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించాలని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేసినంత మాత్రాన సరిపోదని ప్రధాని మంత్రులకు చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాలో నేరుగా యువతతో టచ్‌లో ఉండాలని ప్రధాని సూచించారు.



యువతకు మరింత దగ్గర చేసే రీల్స్ వంటి క్రియేటివ్ కంటెంట్‌ను పోస్టు చేస్తూ ఉండాలని డా ప్రధాని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేపర్ లీక్ నిందితులకు కఠిన శిక్షలు విధించే ముసాయిదా చట్టంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ ఈ సూచనలు చేసినట్టు తెలుస్తోంది.

# ఢిల్లీ ఆందోళన ముసుగులో అరాచక శక్తులు

- పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
- పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు
- నిజమైన విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి
- విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోసే కార్యక్రమం చేశాయి
- దుష్ప్రచారం చేస్తున్న పాక్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లు సీజ్
- గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయితే వారంతా రాజీనామా చేశారా
- మీడియా సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ప్రజానావ, హైదరాబాద్ :** ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని ఒంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర డా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరిరగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందు ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటి 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై ఒంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు డా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందు ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను ఒంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా ఒంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా టమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే జీవ్రాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిట్రూమెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. రళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు. సీఆర్ పాలనలో ప్రభుత్వం అంటేనే పేపర్ లీక్ ప్రభుత్వంగా మారిందని.. ఇది నిజం కాదా? అని ప్రశ్నించారు. నాడు ఎంసెట్ పేపర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పేపర్, ఎస్ఎస్సీ తెలుగు, హిందీ పేపర్లు లీకయ్యాయన్నారు. పరీక్షలంటే పేపర్లు అమ్ముకుని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. మరి ఆనాడు సీఆర్, టీఆర్ రాజీనామా చేశారా? అని నిలదీశారు. తాను గ్రూప్ –1 పేపర్ లీక్‌పై పోరాటం చేస్తుంటే ఏమైందో ఊరంతా చూశారని చెప్పారు. టెన్త్ పేపర్ లీక్ చేస్తే వాడిని పట్టుకోకుండా తనపై సు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారని గుర్తు చేసుకున్నారు. ఇన్ని తప్పిదాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా పేపర్ లీక్‌పై ధర్నా చేయడమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చౌక్‌ను ఎత్తేసినోడు ఈరోజు ధర్నాకు ర్చుంటే ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం నవ్వుతున్నయంటూ వ్యంగ్యంగా అన్నారు. కనీసం పుట్టినరోజు డా నిజాలు చెప్పలేదు.. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీఆర్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. ÷–విట్టర్ టిల్లు బినావూ సంస్థ గ్లోబరీనా నిర్వాకం వల్ల 27 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే కనికరం లేకుండా వాళ్ల తల్లిదండ్రులపై లాఠీఛార్జ్ చేయించిన ఘటనలు మర్చిపోగలమా? అని పేర్కొన్నారు. వూ బినావూ సంస్థ వల్ల అంత మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు రాజీనామా చేయలేదని బీఆర్ఎస్ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇదే విషయంపై టీఆర్‌ను నిలదీయండి.. అప్పుడైనా బుద్ధి వస్తుందంటూ జెన్ జీ తరం పిల్లలకు ఒంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

# ఇజ్రాయెల్ అభ్యంతరాలకు యునెస్కో చెక్

### వెస్ట్‌బ్యాంక్‌లోని సెబాస్టియా, లెబనాన్‌లోని ఐదు కోటలకు ప్రపంచ వారసత్వ హోదా

**సియోల్:** ఇజ్రాయెల్ అభ్యంతరాలను పక్కనపెట్టి యునెస్కో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని సెబాస్టియా, దక్షిణ లెబనాన్‌లోని మౌంట్ అమెల్ ప్రాంతానికి చెందిన ఐదు కోటలను ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చింది. వీటిని ప్రమాదంలో ఉన్న ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలోనూ నమోదు చేసింది. బుసాన్‌లో జరిగిన యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సెబాస్టియా ప్రాచీన సమరియా నగరంగా గుర్తింపు పొందిన చారిత్రక ప్రదేశం కాగా, మౌంట్ అమెల్ కోటలు క్రూసేడర్, అయ్యూబీద్, మమ్లూక్ కాలాల వాస్తుశిల్పానికి నిదర్శనాలుగా యునెస్కో పేర్కొంది.

# భారత నైపుణ్యానికి రొమేనియా రెడ్‌కార్పెట్

- ఉద్యోగుల రాకపోకలకు మొబిలిటీ ఒప్పందం దిశగా అడుగులు
- యూపీఐ, రక్షణ తయారీ, పెట్టుబడులపై కీలక చర్చలు

**బుఖారెస్ట్:** భారత నైపుణ్యానికి అంతర్జాతీయ స్థాయిలో మరో కీలక అవకాశం దక్కనుంది. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు వీలు కల్పించే మొబిలిటీ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్ (ఎంపీఏ) ఖరారు చేసేందుకు భారత్, రొమేనియా వేగంగా కసరత్తు చేస్తున్నాయి. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఒప్పందాన్ని తుది దశకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నట్లు విదేశాంగ శాఖ (పశ్చిమ విభాగం) కార్యదర్శి సిబి జార్జ్ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రొమేనియా పర్యటన సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రొమేనియాలో భారత నైపుణ్య ఉద్యోగులకు విశేష ఆదరణ ఉందని సిబి జార్జ్ తెలిపారు. అక్కడి పరిశ్రమలు, వివిధ రంగాల్లో పెరుగుతున్న అవసరాల ను దృష్టిలో ఉంచుకుని నైపుణ్య నిపుణుల రాకపోకలకు ప్రత్యేక ఒప్పందం కుదుర్చేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. రొమేనియా రాష్ట్రపతి నికుషోర్ డాన్, ప్రధానమంత్రితో జరిగిన ప్రతినిధి స్థాయి సమావేశాల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు.

### వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకార విస్తరణ

భారత్, రొమేనియా మధ్య వాణిజ్యం, సాంకేతికత, పర్యాటకం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రతిభా మార్పిడి వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. రొమేనియాలో భారత యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) సేవలను ప్రవేశపెట్టే అవకాశాన్ని పరిశీలించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన రొమేనియా సహచరుడు నికుషోర్ డాన్‌కు సూచించారు. దీంతో వాణిజ్యం, పర్యాటక రంగాలకు కొత్త ఊపు లభిస్తుందని అభిప్రాయపడ్డా రు. రక్షణ తయారీ, పారిశ్రామిక భాగస్వామ్యం, సముద్ర భద్రత, సైబర్ భద్రత, తదుపరి తరం డ్రోన్ సాంకేతికత వంటి రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారానికి విశాల అవకాశాలు ఉన్నాయని సిబి జార్జ్ పేర్కొన్నారు. పౌర, రక్షణ విమానయాన రంగాల్లో ఉమ్మడి తయారీ, సాంకేతిక అభివృద్ధిపై భారత సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. పేలుడు పదార్థాల తయారీ రంగంలో భారత, రొమేనియా సంస్థల మధ్య ఇప్పటికే భాగస్వామ్యం ఏర్పడినట్లు వెల్లడించారు. ఉగ్రవాద నిర్మూలనలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించినట్లు సిబి జార్జ్ తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిని రొమేనియా తీవ్రంగా ఖండించిందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు.

# జై జగన్నాథ్ నినాదాలతో మార్మోగిన పూరీ

- వైభవంగా ముగిసిన బహుడా యాత్ర
- శ్రీమందిరానికి చేరుకున్న జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర రథాలు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

**భువనేశ్వర్:** జగన్నాథ రథయాత్రలో కీలక ఘట్టమైన బహుడా యాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. వారంరోజుల పాటు గుండిచా ఆలయంలో కొలువుదీరిన శ్రీ జగన్నాథుడు, అన్న బలభద్రుడు, సోదరి సుభద్రాదేవి తిరిగి శ్రీమంది రానికి చేరుకున్నారు. సుమారు 2.6 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన మూడు మహా రథాలు రాత్రి ఆలయ సింహద్వారం వద్దకు చేరుకోగా, లక్షలాది మంది భక్తులు 'జై జగన్నాథ్', 'హరిబోల్' నినాదాలతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సాయంత్రం 4.30 గంటలకు బలభద్రుడి తాలధ్వజ రథాన్ని ముందుగా లాగగా, అది తొలుత సింహద్వా రం వద్దకు చేరుకుంది. అనంతరం సుభద్రాదేవి దర్పదళన్ రథం చేరుకుంది. చివరగా శ్రీ జగన్నాథుడి నందిఘోష రథం రాత్రి 10.57 గంటలకు ఆలయ ముఖద్వారం వద్దకు చేరుకోవడంతో బహుడా యాత్ర ముగిసింది. బహుడా యాత్ర సందర్భంగా విషాద ఘటన కూడా చోటుచేసుకుంది. సుభద్రాదేవి రథాన్ని లాగుతున్న సమయంలో కటక్‌కు చెందిన ఓ భక్తుడు ఊపిరాడక మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఈ ఏడాది రథయాత్ర మృతుల సంఖ్య మూడుకు చేరింది.

### కట్టుదిట్టమైన భద్రత

గత రథయాత్రలో జరిగిన తొక్కిసలాట ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పూరీ నగరంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 13 వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించడంతో పాటు 400కుపైగా ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు.

# కరీమ్ ఖాన్‌కు ఐసీసీ గుడ్‌బై

- లైంగిక వేధింపుల ఆరోపణలతో పదవి కోల్పోయిన ప్రధాన ప్రాసిక్యూటర్
- భారీ మెజారిటీతో సభ్య దేశాల నిర్ణయం
- ఆరోపణలను ఖండించిన ఖాన్
- అంతర్జాతీయంగా చర్చనీయాంశమైన పరిణామం

**జెనీవా:** అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ప్రధాన ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్‌ను పదవి నుంచి తొలగిస్తూ సభ్య దేశాలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయి. ఆయనపై వచ్చిన లైంగిక దుర్వ్యవహార ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో భారీ మెజారిటీతో సభ్య దేశాలు పదవీచ్యుతికి మద్దతు తెలిపాయి. ఐసీసీ ఏర్పాటైనప్ప టి నుంచి ప్రధాన ప్రాసిక్యూటర్‌ను సభ్య దేశాలు ఓటింగ్ ద్వారా పదవి నుంచి తొలగించడం ఇదే మొదటిసారి. బ్రిటన్‌కు చెందిన న్యాయవాది కరీమ్ ఖాన్‌పై మహిళా సహాయకురాలితో లైంగిక దుర్వ్యవ హారానికి




పాల్పడ్డారనే ఆరోపణలు దాదాపు రెండేళ్ల క్రితం వెలుగులోకి వచ్చాయి. అయితే వాటిని ఆయన నిరంతరం ఖండిస్తూ వచ్చారు. ఐసీసీ పర్యవేక్షణ సంస్థ కార్యనిర్వాహక కమిటీ నిర్వహించిన దర్యాప్తు లో తీవ్ర దుర్వ్యవహారం జరిగినట్లు నిర్ధారణకు రావడంతో గత జూన్‌లో ఆయనను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించారు. అయితే ఈ ఆరోపణలు, కమిటీ నివేదికలోని నిర్ధారణలను కరీమ్ ఖాన్ పూర్తిగా ఖండిస్తూ అవి నిరాధారమని పేర్కొన్నారు.

### అమెరికా–ఐసీసీ విభేదాల వేళ కీలక పరిణామం

ఐసీసీపై అమెరికా తీవ్ర విమర్శలు చేస్తున్న సమయంలో ఈ నిర్ణయం వెలువడడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇటీవల ఐసీసీ అమెరికా సార్వభౌమాధికారానికి ముప్పుగా మారిందని ఆరోపిస్తూ, సభ్య దేశాలు కోర్టు నుంచి వైదొలగాలని పిలుపునిచ్చారు. ఐసీసీతో సహకరిస్తున్న సంస్థలపై ఆంక్షలు విధించడం, కోర్టు సిబ్బంది అమెరికా ప్రయాణాలను నిషేధించడం వంటి చర్యలు కూడా చేపడతామని ప్రకటించారు. గాజా యుద్ధానికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవావ్ గల్లంట్‌లపై 2024లో జారీ చేసిన అరెస్టు వారెంట్లపై కరీమ్ ఖాన్ తొలగింపు వల్ల ఎలాంటి తక్షణ ప్రభావం ఉండదని న్యాయ నిపుణులు స్పష్టం చేశారు.

### రాజకీయ కోణంపైనా చర్చ

కరీమ్ ఖాన్‌పై వచ్చిన లైంగిక దుర్వ్యవహార ఆరోపణలు, గాజా యుద్ధ నేరాలపై ఐసీసీ దర్యాప్తు ఒకే సమయంలో కొనసాగడంతో ఈ వ్యవహారం రాజకీయ చర్చకు దారితీసింది. పాశ్చాత్య దేశాల మిత్రదేశ నాయకులపై తొలిసారిగా ఐసీసీ చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఈ పరిణామాల వెనుక రాజకీయ కోణం కూడా ఉందనే అభిప్రాయాలు అంతర్జాతీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

# భారతీయ సంస్కృతే జీవన మార్గం

- పాశ్చాత్య జీవనశైలిని అనుకరించొద్దు
- మాతృత్వం, కుటుంబ వ్యవస్థపై ప్రపంచవ్యాప్తంగా ప్రశ్నలు పెరుగుతున్నాయి
- ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భగవత్

**న్యూఢిల్లీ:** భారతదేశంలో నివసించే ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు అనుగుణంగా జీవించాలే తప్ప, ఆలోచించకుండా పాశ్చాత్య జీవనశైలిని అనుసరించకూడదని ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ అన్నారు. కాలానుగుణ మాతృత్వం అంశంపై విశ్వమంగళ్య సభ నిర్వహించిన రెండురోజుల సదస్సు ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆయన ప్రసంగించారు. సృష్టి ఆవిర్భావం, పోషణ, కొనసాగింపు అన్నీ మాతృత్వంపైనే ఆధారపడి ఉంటాయని భగవత్ పేర్కొన్నారు. మాతృత్వం లేకుండా సమాజం, కుటుంబ వ్యవస్థ నిలవదని, అది మానవ జీవనానికి ప్రాథమిక ఆధారమని చెప్పారు. వలస పాలన కాలంలో భారతీయులు తమ సొంత సంప్రదాయాలపై విశ్వాసాన్ని కోల్పోయారని, మన సంస్కృతి, ఆచారాలు తప్పని భావించే అపోహలను కావాలనే వ్యాప్తి చేశారని ఆయన అన్నారు. ఇలాంటి ఆలోచనల వల్ల కుటుంబం, సమాజం పట్ల బాధ్యతాభావం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.



### అతి వ్యక్తివాదంపై విమర్శలు

అత్యంత వ్యక్తివాదం (ఎక్స్‌ట్రీమ్ ఇండివిడ్యువలిజం) సమాజానికి మేలు చేయదని భగవత్ అన్నారు. కుటుంబం, పిల్లలు, సమాజం పట్ల బాధ్యతలను భారం అన్నట్లుగా చూడటం సరైన విధానం కాదన్నారు. ఈ సిద్ధాంతాలను అనుసరించిన దేశాలు కూడా ఇప్పుడు వాటి ప్రభావాన్ని పునఃపరిశీలిస్తున్నాయని పేర్కొన్నారు. శాస్త్ర విజ్ఞానం అన్ని ప్రశ్నలకు సమాధానం కాదని, శాస్త్రానికీ పరిమితులు ఉన్నాయని ఇప్పుడు శాస్త్రవేత్తలే అంగీకరిస్తున్నారని భగవత్ అన్నారు. భారతీయ సంప్రదాయాలు కేవలం సిద్ధాంతాలపై కాకుండా అనుభవాలపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. సాంకేతిక పురోగతికి భయపడాల్సిన అవసరం లేదని, సాంకేతికతను మానవ సంక్షేమానికి వినియోగించే స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజంలో పవిత్రమైన, విలువైన అంశాలను దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని భగవత్ ఆరోపించారు. భారతీయ సంస్కృతి వైవిధ్యంలో ఏకత్వాన్ని విశ్వసిస్తుందని, అదే భారతీయ దృక్పథానికి మూలసూత్రమని ఆయన అన్నారు. జూలై 23, 24 తేదీల్లో జరిగిన ఈ రెండురోజుల సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 280 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి 900 మందికిపైగా మహిళలు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఇప్పుడు మౌనం వహిస్తే.. మరెప్పుడూ ప్రశ్నించలేం

### కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడి

**న్యూఢిల్లీ :** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వర తమ ఆందోళనలు కొనసాగుతాయని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది. అదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపింది. గతంలో తమకు ఆందోళనలు చేసిన నేపథ్యం ఏవూ లేదని.. విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం కొనసాగిస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. విద్యా వ్యవస్థ నాశనమైనందుకు దేశంలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. అందుకే కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులకు భయపడి ప్రశ్నించకపోతే భవిష్యత్తు ఉండదని.. ఇప్పుడు మౌనం వహిస్తే, దేశం ఇంకెప్పటికీ ముందుకు సాగదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగు తున్నాయని.. ప్రజల మద్దతును ఎప్పటికీ మరిచిపోబోమని దీప్కే



పేర్కొన్నారు. యువత మద్దతుతోనే ఇన్ని రోజులు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. చర్చల కోసం తాము కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసానికి వెళ్లబోమని.. జంతర్‌మంతర్ వద్దే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో దిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకు వేల సంఖ్యలో యువకులు చేరుకుంటున్నారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున భద్రతాబలగాలను మోహరించారు.

# అమెరికాతో చేతులు కలపనున్న ఉక్రెయిన్

- పేట్రియట్ క్షిపణుల తయారీకి సన్నాహాలు
- రేథియాన్ సంస్థతో జెలెన్‌స్కీ కీలక చర్చలు
- రష్యా క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు సంయుక్త ఉత్పత్తిపై దృష్టి
- డ్రోన్ దాడులతో మాస్కోపై ఒత్తిడి పెంచుతున్న కీవ్

**కీవ్:** రష్యా నుంచి కొనసాగుతున్న క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అమెరికాతో రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఉక్రెయిన్ అడుగులు వేస్తోంది. అత్యాధునిక పేట్రియట్ వైమానిక రక్షణ వ్యవస్థల తయారీపై అమెరికాకు చెందిన రేథియాన్ సంస్థతో చర్చలు ప్రారంభించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ వెల్లడించారు. ఈ అంశంపై రేథియాన్ సంస్థ ఉన్నతాధికారులతో కీవ్‌లో సమావేశమై సంయుక్త ఉత్పత్తి అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్‌లోనే పేట్రియట్ వ్యవస్థల తయారీకి అవసరమైన లైసెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సహకారంతో పేట్రియట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులను ఉక్రెయిన్‌లోనే ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని జెలెన్‌స్కీ చెప్పారు. రష్యా తరచూ ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణుల నుంచి పౌరులు, కీలక మౌలిక సదుపాయాలను రక్షించడంలో పేట్రియట్ వ్యవస్థ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. అయితే ఉక్రెయిన్‌లో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో తయారీ ప్రారంభించేందుకు మరికొన్ని సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### రష్యాపై డ్రోన్ దాడులు ఉధృతం

మరోవైపు, రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులను మరింత ఉధృతం చేసింది. రష్యాలోని అతిపెద్ద ఆన్‌లైన్ రిటైల్ సంస్థ 'వైల్డ్‌బెర్రీస్'కు చెందిన సెయింట్ పీటర్స్‌బర్గ్, లెనిన్‌గ్రాడ్ ప్రాంతం, రష్యా ఆక్రమిత క్రిమియాలోని సిమ్ఫెరోపోల్‌లో ఉన్న లాజిస్టిక్స్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడులు జరిగినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు టటియానా కిమ్ వెల్లడించారు. ఈ దాడుల అనంతరం భారీగా పొగలు ఎగసిపడిన దృశ్యాలు రష్యా మీడియాలో ప్రసారమయ్యాయి. అదే సమయంలో సరిహద్దుకు దాదాపు 1,350 కిలోమీటర్ల దూరంలో ఉన్న చమురు నిల్వ కేంద్రంతో పాటు ఓ సైనిక పరిశ్రమపై కూడా ఉక్రెయిన్ సుదూర శ్రేణి ఆయుధాలతో దాడులు నిర్వహించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. అయితే ఉక్రెయిన్ వైమానిక దాడులను సమర్థంగా తిప్పికొట్టామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఒక్క రాత్రిలోనే ఉక్రెయిన్‌కు చెందిన 571 డ్రోన్లను తమ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని వెల్లడించింది. ఇరు దేశాలు ఒకదానిపై ఒకటి వైమానిక దాడులను మరింత తీవ్రతరం చేయడంతో యుద్ధ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి.

# కామన్వెల్త్‌లో భారత్‌కు డోపింగ్ షాక్

- వెండి పతక విజేత తులికా మాన్‌పై తాత్కాలిక సస్పెన్షన్
- బాక్సింగ్‌లో సెమీస్‌కు లవ్లీనా
- భారత్‌కు తొలి పతకం ఖాయం ఈతలో సెమీఫైనల్‌కు శ్రీహరి నటరాజ్
- పారా స్విమ్మింగ్‌లో ఇద్దరు ఫైనల్‌కు




**గ్లాస్గో/న్యూఢిల్లీ:** కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు మరోసారి డోపింగ్ వివాదం ఎదురైంది. గత కామన్వెల్త్ క్రీడల్లో జూడోలో వెండి పతకం సాధించిన తులికా మాన్ గ్లాస్గో చేరకముందే తాత్కాలిక సస్పెన్షన్‌కు గురైంది. వరుసగా మూడు సార్లు వేర్‌అబౌట్స్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా ఆమెపై చర్యలు తీసుకున్నారు. దీంతో +78 కేజీల విభాగంలో భారత్‌కు ఉన్న ప్రధాన పతక ఆశలు దెబ్బతిన్నాయి. ఈ ఉల్లంఘన కారణంగా తులికా రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. ఒక రోజు క్రితమే మరో జూడో క్రీడాకారుడు అరుణ్‌కుమార్ (-73 కేజీలు) నిషేధిత స్టెరాయిడ్ పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో జట్టు నుంచి తప్పుకున్నాడు. దీంతో భారత జూడో జట్టు బలం 12 మందికి తగ్గిపోయింది. ఇందులో ఆరుగురు పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు.

### లవ్లీనాకు పతకం ఖాయం

ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గొహైన్‌కు మహిళల 75 కేజీల బాక్సింగ్‌లో నేరుగా సెమీఫైనల్ బెర్త్ లభించింది. దీంతో భారత్‌కు కనీసం ఒక పతకం ఖాయమైంది. రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న శ్రీహరి నటరాజ్ పురుషుల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో 25.52 సెకన్ల టైమింగ్‌తో సంయుక్తంగా 14వ స్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించాడు. పారా స్విమ్మింగ్‌లో ఎస్-13 విభాగం 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో ఆర్‌వీవీబీకే బుడిగిన, ఇమామ్ అలీ ఫైనల్‌కు చేరుకున్నారు.

హీట్స్‌లో బుడిగిన మూడో స్థానంలో నిలవగా, ఇమామ్ అలీ ఎనిమిదో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. పురుషుల లైట్‌వెయిట్ పవర్ లిఫ్టింగ్‌లో అశోక్ మాలిక్ 143.8 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి పతకాన్ని చేజార్చుకున్నాడు. మరో భారత ఆటగాడు పరంజీత్ కుమార్ 135.6 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచాడు.

### పరిమిత క్రీడలతో..

ఈసారి కామన్వెల్త్ క్రీడలు కేవలం నాలుగు వేదికల్లో, 10 క్రీడాంశాలతోనే నిర్వహిస్తున్నారు. భారత్‌కు ఎక్కువ పతకాలు అందించే షూటింగ్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హాకీ వంటి క్రీడలు ఈసారి లేకపోవడం భారత అవకాశాలపై ప్రభావం చూపుతోంది.

# భారత్ నేరుగా క్వార్టర్స్‌లోనే..

- ఆసియా క్రీడల క్రికెట్‌లో డిఫెండింగ్ చాంపియన్లకు నేరుగా నాకౌట్ అవకాశం
- మహిళలకు జపాన్ సవాల్
- పురుషుల సెమీస్‌లో పాక్‌తో హై ఓల్టేజ్ మ్యాచ్‌కు అవకాశం

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఆసియా క్రీడల క్రికెట్ టోర్నీ డ్రాను నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. డిఫెండింగ్ చాంపియన్లైన భారత్, పాకిస్థాన్‌కు పురుషులు, మహిళల విభాగాల్లో నేరుగా క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశం కల్పించారు. దీంతో ఇరు జట్లు ప్రాథమిక దశ పోటీలను ఆడకుండానే నాకౌట్ దశ నుంచి తమ ప్రచారాన్ని ప్రారంభించనున్నాయి. మహిళల విభాగంలో భారత జట్టు క్వార్టర్ ఫైనల్లో జపాన్‌తో తలపడనుంది. ఆ మ్యాచ్‌లో విజయం సాధిస్తే సెమీఫైనల్లో బంగ్లాదేశ్ లేదా చైనా జట్టుతో పోటీ పడుతుంది. మరోవైపు టోర్నీ ఫలితాలను బట్టి మహిళల ఫైనల్లో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడే అవకాశాలు కూడా ఉన్నాయి. పురుషుల విభాగంలో భారత జట్టు ప్రత్యర్థి ప్రాథమిక దశ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఖరారు కానుంది. డ్రా ప్రకారం సెమీఫైనల్లో భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ పోరు జరిగే అవకాశం కనిపిస్తోంది.

### పురుషుల విభాగంలో 10 జట్లు

పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు, మహిళల పోటీలు సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు జపాన్‌లోని ఐచి ప్రిఫెక్చర్‌లో ఉన్న కొరోగి అథ్లెటిక్ పార్క్‌లో టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. పురుషుల విభాగంలో మొత్తం 10 జట్లు పోటీపడనున్నాయి. ప్రాథమిక దశలో గ్రూప్-ఏలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్ జట్లు, గ్రూప్-బీలో హాంకాంగ్ చైనా, మలేసియా, ఒమన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ల అనంతరం విజేతలు క్వార్టర్ ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌తో పాటు ఇతర అగ్రశ్రేణి జట్లను ఎదుర్కొంటారు. భారత పురుషుల జట్టుకు శ్రేయస్ అయ్యర్, మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం వహించనున్నారు.



# దిమాపూర్‌కు జాతీయ క్రీడా ప్రతిభా కేంద్రం హోదా

- ఎస్ఏఐ–నాగాలాండ్ ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం
- దశలవారీగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి

**కోహిమా:** నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో ఉన్న భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఐ) శిక్షణ కేంద్రాన్ని (ఎస్‌టీసీ) దశలవారీగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎన్‌సీఓఈ)గా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ఏఐ, నాగాలాండ్ ప్రభుత్వం శుక్రవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ప్రస్తుతం దిమాపూర్‌లోని హాఫ్ నగర్‌జాన్ ఎస్‌టీసీలో బాక్సింగ్, ఫుట్‌బాల్, సెపక్‌టక్రా విభాగాల్లో శిక్షణ పొందుతున్న 62మంది నివాస అథ్లెట్లను పునరుద్ధరించిన మల్టీ డిసిప్లినరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఎండీఎస్‌సీ)కు తరలించనున్నారు. దీంతో అత్యాధునిక హై-పర్ఫార్మెన్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. 64 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎండీఎస్‌సీని దశలవారీగా ఎన్‌సీఓఈగా తీర్చిదిద్దనున్నారు. ఇందులో భాగంగా 24 గదుల హాస్టల్-కమ్-రెజ్లింగ్ అఖాడా, ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ బహుళ ప్రయోజనాల హాల్, ఫుట్‌బాల్ మైదానాన్ని నాగాలాండ్ ప్రభుత్వం ఉమ్మడి వినియోగానికి అందించనుంది. అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు సిద్ధమైన తర్వాత అథ్లెటిక్స్, రెజ్లింగ్, షూటింగ్, ఆర్చరీ, హాకీ, వుషూ, జూడో, పెన్‌కాక్ సిలాట్ వంటి విభాగాలను కూడా ఈ కేంద్రంలో ప్రారంభించే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నీఫ్యూ రియో మాట్లాడుతూ, ఈ ఒప్పందం నాగాలాండ్ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసే చారిత్రక ఘట్టమని అన్నారు. రెండు దశాబ్దాల క్రితమే బహుళ క్రీడా సముదాయాన్ని ప్రతిభా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తమపై విశ్వాసం ఉంచి భాగస్వామ్యం చేసిన ఎస్ఏఐకి కృతజ్ఞతలు తెలిపారు.

### నెల రోజుల్లో మౌలిక సదుపాయాల పూర్తి

ఎండీఎస్‌సీలో పెండింగ్‌లో ఉన్న సివిల్, విద్యుత్, పారిశుధ్య పనులు, ఫినిషింగ్ వర్క్స్, ప్రహరీ గోడ పునరుద్ధరణ, భద్రతా ఏర్పాట్లను నెల రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ముఖ్యమంత్రి ఆదేశించారు. అనంతరం ఎస్ఏఐ ఈశాన్య ప్రాంతీయ కేంద్రం (ఇంఫాల్) ఆధ్వర్యంలో అథ్లెట్లు, కోచ్‌లు, క్రీడా సామగ్రి తరలింపుతో పాటు సీసీటీవీ, అగ్నిమాపక వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. ఎంఓయూ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నీఫ్యూ రియో, మంత్రులు, నాగాలాండ్ ఒలింపిక్ అసోసియేషన్, యువజన వనరులు-క్రీడల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో యాషెస్ టెస్టు?

- సానుకూలంగా క్రికెట్ ఆస్ట్రేలియా
- భవిష్యత్తులో నిర్వహణకు సిద్ధమే
- ప్రస్తుతం ఎలాంటి ప్రణాళిక లేదు
- మూడు బోర్డుల సమన్వయం కీలకం
- సీఏ సీఈవో టాడ్ గ్రీన్‌బర్గ్‌



**మెల్‌బోర్న్:** ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక ద్వైపాక్షిక సిరీస్‌గా గుర్తింపు పొందిన యాషెస్ టెస్టును భవిష్యత్తులో భారత్‌లో నిర్వహించే అవకాశాలను క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) పరిశీలిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్‌లో చెన్నైలో బిగ్‌బ్యాష్ లీగ్ (బీబీఎల్) ప్రారంభ మ్యాచ్‌ను నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, యాషెస్‌ను కూడా భారత్‌లో నిర్వహించే అంశంపై సీఏ ఆసక్తి వ్యక్తం చేసింది. బీబీసీ స్టంప్డ్ పోడ్‌కాస్ట్‌లో క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో టాడ్ గ్రీన్‌బర్గ్ మాట్లాడుతూ, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో తమకు అత్యంత సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. భారత్‌లో మరిన్ని అంతర్జాతీయ క్రికెట్ ఈవెంట్లను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం యాషెస్‌ను భారత్‌లో నిర్వహించే ప్రణాళిక లేదని, భవిష్యత్తులో అలాంటి ప్రతిపాదన వస్తే పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

### షెడ్యూల్ సవాల్

ప్రపంచ క్రికెట్ క్యాలెండర్ ఇప్పటికే పూర్తిగా నిండిపోయిందని, యాషెస్‌ను భారత్‌లో నిర్వహించాలంటే క్రికెట్ ఆస్ట్రేలియా, ఈసీబీ, బీసీసీఐల మధ్య విస్తృత సమన్వయం అవసరమని గ్రీన్‌బర్గ్ అన్నారు. ఏడాదిలో 365 రోజులు మాత్రమే ఉండటంతో కొత్త ఈవెంట్లకు సమయం కేటాయించడం పెద్ద సవాలుగా మారుతోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, తదుపరి యాషెస్ టెస్టు సిరీస్‌కు వచ్చే ఏడాది ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# చెస్ ఒలింపియాడ్‌కు భారత జట్లు ఖరారు

- గుకేశ్, ప్రగ్యానంద, వైశాలిపై టైటిల్ రక్షణ బాధ్యతలు
- సెప్టెంబర్ 16 నుంచి ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో పోటీలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ చెస్ చాంపియన్ డి. గుకేశ్, అద్భుత ఫామ్‌లో ఉన్న ఆర్. ప్రగ్యానంద, మహిళల కాండిడేట్స్ విజేత ఆర్. వైశాలి నేతృత్వంలో ఫిడే చెస్ ఒలింపియాడ్‌కు భారత జట్లను ప్రకటించారు. సెప్టెంబర్ 16 నుంచి 27 వరకు ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో పురుషులు, మహిళల విభాగాల్లో డిఫెండింగ్ చాంపియన్‌గా భారత్ బరిలోకి దిగుతోంది. ఓపెన్ విభాగంలో గుకేశ్‌తో పాటు అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రగ్యానంద, నిహాల్ సరిన్, విదిత్ గుజరాతీకి చోటు దక్కింది. 2024లో టైటిల్ గెలిచిన జట్టుతో పోలిస్తే నిహాల్ సరిన్ మాత్రమే కొత్తగా ఎంపికయ్యాడు. జట్టుకు శ్రీనాథ్ నారాయణన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

### మహిళల జట్టులో హంపీ, వైశాలి

మహిళల విభాగంలో కోనేరు హంపీ, ఆర్. వైశాలి, ప్రపంచకప్ విజేత దివ్యా దేశ్‌ముఖ్, వంతికా అగర్వాల్, సవితా శ్రీ బి.లకు స్థానం లభించింది. 2024లో స్వర్ణం గెలిచిన జట్టులో హంపీ, సవితా భాగస్వాములు కాలేదు. మహిళల జట్టుకు స్వయం మిశ్రా కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఇటీవల నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ నంబర్-1 మాగ్నస్ కార్ల్‌సన్‌తో పాటు గుకేశ్‌ను కూడా ఓడించి టైటిల్ సాధించిన ప్రగ్యానంద అద్భుత ఫామ్‌లో ఉన్నాడు.

## Business బిజినెస్

# ఇండియా పోస్ట్‌తో చేతులు కలిపిన ఫ్లిప్‌కార్ట్

- దేశవ్యాప్తంగా పార్శిళ్ల పంపిణీకి కీలక ఒప్పందం
- 1.6 లక్షల పోస్టాఫీసుల నెట్‌వర్క్‌తో మారుమూల ప్రాంతాలకూ వేగవంతమైన డెలివరీలు

**న్యూఢిల్లీ:** ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ దేశవ్యాప్తంగా వినియోగదారులకు పార్శిళ్లను చేరవేసేందుకు భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్)తో కీలక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో ఇండియా పోస్ట్‌కు చెందిన 1.6 లక్షలకు పైగా పోస్టాఫీసుల విస్తృత నెట్‌వర్క్‌ను ఫ్లిప్‌కార్ట్ వినియోగించుకోనుంది. దీంతో ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో డెలివరీ సేవలు మరింత విస్తరించనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం దేశవ్యాప్తంగా ఫ్లిప్‌కార్ట్ పార్శిళ్ల లాస్ట్-మైల్ డెలివరీ సేవలను ఇండియా పోస్ట్ నిర్వహించనుంది. పట్టణాలు, అర్ధపట్టణాలు, గ్రామీణ ప్రాంతాలతో పాటు సేవలు సరిగా అందని ప్రాంతాలకూ పార్శిళ్ల పంపిణీ చేపట్టనుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ప్రీపెయిడ్, క్యాష్-ఆన్-డెలివరీ (సీఓడీ) పార్శిళ్ల పంపిణీ, ఓటీపీ ఆధారిత డెలివరీ ధ్రువీకరణ, రియల్‌టైమ్ షిప్‌మెంట్ ట్రాకింగ్ వంటి సేవలను ఇండియా పోస్ట్ అందించనుంది. ఈ ఒప్పందం ద్వారా డెలివరీ సామర్థ్యం పెరగడంతో పాటు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. కాగా, గతేడాది డిసెంబర్‌లో ఇదే తరహా భాగస్వామ్య ఒప్పందాన్ని భారత తపాలా శాఖ అమెజాన్ ఇండియాతో కూడా కుదుర్చుకుంది. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందం ద్వారా దేశవ్యాప్తంగా ఈ-కామర్స్ డెలివరీ సేవల్లో ఇండియా పోస్ట్ పాత్ర మరింత బలోపేతం కానుంది.

# లాభాల్లో శ్రీరామ్ ఫైనాన్స్

- తొలి త్రైమాసికంలో 60% పెరిగిన నికర లాభం

**ముంబై:** దేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ శ్రీరామ్ ఫైనాన్స్ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) 60 శాతం నికర లాభ వృద్ధితో రూ.3,453 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 33.67 శాతం పెరిగి రూ.8,056 కోట్లకు చేరగా, నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 8.11 శాతం నుంచి 9.04 శాతానికి పెరగడం ఫలితాలకు ఊతమిచ్చింది. జపాన్‌కు చెందిన ఎంయూఎఫ్‌జీ 20శాతం వాటాను 4.4 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంతో సంస్థ మూలధనం బలోపేతమైందని, నిధుల సమీకరణ వ్యయం తగ్గి ఎన్ఐఎం మెరుగుపడిందని ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉమేశ్ రేవంకర్ తెలిపారు. స్వల్పకాలంలో 9 శాతం ఎన్ఐఎంను కొనసాగించడమే లక్ష్యమన్నారు. జూన్ 30 నాటికి నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) 15 శాతానికి పైగా, రుణాల పంపిణీ 19 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 శాతం ఏయూఎం వృద్ధి లక్ష్యాన్ని కొనసాగిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇతర ఆదాయం కూడా 44 శాతం పెరిగి రూ.1,105 కోట్లకు చేరింది. అయితే నిర్మాణ పరికరాల రుణాలు 25 శాతం తగ్గగా, ఎంఎస్‌ఎంఈ రుణాల వృద్ధి 8 శాతానికే పరిమితమైంది. గ్రాస్ స్టేజ్-3 రుణాలు 4.58 శాతం నుంచి 4.64 శాతానికి స్వల్పంగా పెరిగాయి. మధ్య భారతంలో తక్కువ వర్షాల ప్రభావంతో రెండో త్రైమాసికంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ముఖ్యంగా వ్యవసాయ, రవాణా రంగ రుణాలపై కొంత ప్రభావం ఉండే అవకాశం ఉందని సంస్థ అభిప్రాయపడింది.




# పన్ను ఎగవేతదారులపై ఉక్కుపాదం

- నిజాయితీ పన్ను చెల్లింపుదారులకు గరిష్ఠ సౌలభ్యం కల్పించాలి
- ఐటీ శాఖకు ఐదు కీలక సూచనలు చేసిన నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ:** నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి గరిష్ఠ సౌలభ్యం కల్పిస్తూ, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయపు పన్ను శాఖ అధికారులను ఆదేశించారు. 167వ ఆదాయపు పన్ను దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ, పన్ను వసూళ్లకే పరిమితం కాకుండా న్యాయం, పారదర్శకత, సామర్థ్యం, వ్యాపార సౌలభ్యానికి ప్రాధాన్యం ఇచ్చే శాఖగా ఐటీ విభాగం పనిచేయాలని సూచించారు. రికగ్నైజ్, రెస్పాండ్, రెడ్రెస్, రిఫ్లెక్ట్, రిఫార్మ్ అనే 5 ఆర్ సూత్రాల ఆధారంగా స్పందనాత్మక పన్ను పాలనను అమలు చేయాలని మంత్రి సూచించారు. నిజాయితీగా జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలే తప్ప, ఉద్దేశపూర్వక పన్ను ఎగవేతపై మాత్రం రాజీ ఉండకూడదన్నారు. పన్ను చెల్లింపుదారులను దేశాభివృద్ధిలో భాగస్వాములుగా చూడాలని అధికారులకు సూచించారు.

### ఐటీఆర్‌లు, రిఫండ్‌లలో పురోగతి

ఆదాయపు పన్ను చట్టం–2025తో పన్ను విధానం మరింత సరళమైందని పేర్కొన్న మంత్రి, ఈ-ఫైలింగ్ పోర్టల్ సామర్థ్యం పెరగడంతో ఒకే రోజులో కోటి మందికిపైగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జూలై 21 నాటికి 3.2 కోట్ల ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలుకాగా, వాటిలో 94 శాతం ధ్రువీకరణ, 60 శాతం ప్రాసెసింగ్ పూర్తైందన్నారు. 1.3 కోట్ల రిఫండ్ క్లెయిమ్‌లలో 96 శాతం ధ్రువీకరించగా, 40 శాతం ప్రాసెస్ చేసినట్లు వెల్లడించారు.

### వ్యాజ్యాలు, ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

పన్ను వివాదాల నిర్వహణ కంటే వాటి నివారణపైనే దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ తెలిపిన వివరాల ప్రకారం 2025-26లో 2.24 లక్షల అప్పీల్స్‌ను పరిష్కరించి గత ఏడాదికంటే 30 శాతం మెరుగైన పనితీరు కనబరిచారు. సీబీడీటీ చైర్మన్ రవి అగర్వాల్ మాట్లాడుతూ, సీపీజీఆర్ఏఎంఎస్, ఈ-నివారణ ద్వారా వచ్చిన ఫిర్యాదుల్లో 94–95 శాతం పరిష్కరించినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొనే సమస్యల మూల కారణాలపై కూడా దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

# ఫ్రంట్-రన్నింగ్‌పై సెబీ ఉక్కుపాదం

- యాక్సిస్ ఎంఎఫ్ మాజీ ఫండ్ మేనేజర్‌తో పాటు 21 మందికి రూ.7.5 కోట్ల జరిమానా
- ఏడేళ్ల వరకు మార్కెట్ నిషేధం

**న్యూఢిల్లీ:** యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ ఫ్రంట్-రన్నింగ్ కేసులో సెబీ కఠిన చర్యలు చేపట్టింది. మాజీ ఫండ్ మేనేజర్ వీరేష్ జోషితో పాటు మొత్తం 21 సంస్థలు, వ్యక్తులపై కలిపి రూ.7.5 కోట్ల జరిమానా విధిస్తూ, గరిష్ఠంగా ఏడేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లో కార్యకలాపాలపై నిషేధం విధించింది. దర్యాప్తులో వీరేష్ జోషి, ప్రిజేష్ కురానీతో పాటు పలువురు కలిసి పెద్ద పెట్టుబడిదారు (బిగ్ క్లయింట్) ఆర్డర్ల సమాచారాన్ని ముందుగానే వినియోగించి అక్రమ లావాదేవీలు నిర్వహించి లాభాలు ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. 2023 మధ్యంతర ఉత్తర్వుల మేరకు జప్తు చేసిన రూ.30.56 కోట్లను అక్రమ లాభాలుగా (డిస్‌గార్జ్‌మెంట్) పరిగణిస్తూ, ఆ మొత్తంపై వార్షిక 12 శాతం వడ్డీ చెల్లించాలని కూడా ఆదేశించింది. వీరేష్ జోషిపై రూ.3 కోట్ల జరిమానా, ప్రిజేష్ కురానీపై రూ.1 కోటి జరిమానా విధించిన సెబీ, మిగిలిన 19 మందిపై రూ.5 లక్షల నుంచి రూ.65 లక్షల వరకు జరిమానాలు విధించింది. వారందరినీ గరిష్ఠంగా ఏడేళ్ల పాటు మార్కెట్‌కు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఫ్రంట్-రన్నింగ్ అంటే పెద్ద పెట్టుబడిదారుల కొనుగోలు, అమ్మకాల సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, ఆ సమాచారం బహిర్గతం కాకముందే లావాదేవీలు నిర్వహించి అక్రమ లాభాలు పొందడం.

# ఐదో రోజూ స్టాక్ మార్కెట్లకు నష్టాలే

- అమెరికా టారిఫ్‌ల ఆందోళన.. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్లలో అప్రమత్తత
- సెన్సెక్స్ 332 పాయింట్లు, నిఫ్టీ 102 పాయింట్లు పతనం




**ముంబై:** అమెరికా వాణిజ్య సుంకాలపై కొత్త ఆందోళనలు, పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ నష్టాలతో ముగిశాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐలు) విక్రయాలు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కూడా మార్కెట్‌ను దెబ్బతీశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 331.62 పాయింట్లు (0.43%) క్షీణించి 76,059.77 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఒక దశలో 916.96 పాయింట్లు పడిపోయి 75,474.43ను తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 102.15 పాయింట్లు (0.43%) కోల్పోయి 23,767.45 వద్ద స్థిరపడింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,091.68 పాయింట్లు, నిఫ్టీ 566.85 పాయింట్లు కోల్పోయాయి. సెన్సెక్స్‌లో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, భారతి ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ ప్రధానంగా నష్టపోయాయి. పూర్తి ఏడాది ఆదాయ అంచనాలను తగ్గించడంతో ఇన్ఫోసిస్ షేరు ఒక శాతం క్షీణించింది. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్ లాభాల్లో ముగిశాయి.

### మార్కెట్‌పై చమురు, టారిఫ్‌ల ప్రభావం

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 100 డాలర్లను దాటడం పెట్టుబడిదారుల్లో ఆందోళన కలిగించింది. శుక్రవారం అది 3.66 శాతం తగ్గి 96.98 డాలర్లకు చేరినా, అధిక చమురు ధరలు ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతాయనే ఆందోళన కొనసాగుతోంది. అమెరికా విధించిన కొత్త దిగుమతి సుంకాలు ఎగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలకు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.

# 4డీఎక్స్‌లో 'ది ఒడిస్సీ' సూపర్



క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన 'ది ఒడిస్సీ' ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఐమ్యాక్స్‌లో ఈ సినిమాను చూసిన ప్రేక్షకులు ఇప్పటికే దాని విజువల్స్‌ను ప్రశంసిస్తుండగా, 4డీఎక్స్ థియేటర్లలో వీక్షించిన వారు మాత్రం ఇది పూర్తిగా భిన్నమైన అనుభూతి అని చెబుతున్నారు. సినిమా సన్నివేశాలకు అనుగుణంగా కదిలే సీట్లు, నీటి జల్లులు, గాలి, పొగ, ప్రత్యేక లైటింగ్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులను సినిమా ప్రపంచంలోకి తీసుకెళ్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఈ సినిమాలో సముద్ర ప్రయాణాలు, యుద్ధాలు, కోటలు, చీకటి గుహల నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో 4డీఎక్స్ ఎఫెక్ట్స్ మరింత సహజంగా అనిపిస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. పడవలు అలల్లో ఊగుతున్నప్పుడు సీట్లు కూడా అదే విధంగా కదలడం, సముద్రపు తేమను గుర్తు చేసే నీటి జల్లులు, యుద్ధ సన్నివేశాల్లో పొగలు, గాలి ఎఫెక్ట్స్ రావడం వల్ల తాము సినిమా చూస్తున్నట్లు కాకుండా అందులోని పాత్రలతో కలిసి ప్రయాణిస్తున్నామనే భావన కలిగిందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా చారిబ్డిస్ మహా సుడిగుండం సన్నివేశం, ట్రాయ్ యుద్ధ ఘట్టాలు, సముద్ర యాన ఎపిసోడ్‌లకు ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. సీట్ల కుదుపులు అంత సహజంగా ఉండటంతో కొందరి చేతుల్లోని పాప్‌కార్న్ బకెట్లు కూడా కిందపడిపోయాయని నెటిజన్లు సరదాగా పంచుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 800కు పైగా 4డీఎక్స్ థియేటర్లు ఉండగా, హైదరాబాద్‌లో మూడు ఉన్నాయి. లాస్ ఏంజెలెస్‌లోని రీగల్ సినిమాస్ 4డీఎక్స్ థియేటర్‌లో ఈ చిత్రానికి విశేష స్పందన లభిస్తోంది. అక్కడ సినిమా చూసిన వారు సినిమాను కేవలం చూడడం కాదు.. ఒడిస్సియస్‌తో కలిసి ప్రయాణిస్తున్న అనుభూతి కలుగుతుంది. ప్రతి సన్నివేశాన్ని ప్రత్యక్షంగా అనుభవించినట్లే ఉంటుంది అంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ పోస్టులు వైరల్ అవుతుండటంతో, ఇప్పటివరకు సాధారణ స్క్రీన్లు లేదా ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన ప్రేక్షకులు కూడా మరోసారి 4డీఎక్స్‌లో చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పలుచోట్ల 4డీఎక్స్ షోలకు డిమాండ్ పెరుగుతోంది.

# రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్?



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటి సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో డా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు డా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

# 'రామాయణ' కోసం ఎంతో కష్టపడ్డా



దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. అమెరికాలో జరుగుతున్న శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. ఈ కార్యక్రమంలో హీరోలు రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొని సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్ నటనపై యశ్ ప్రశంసలు కురిపించారు. ''రాముడి పాత్రను పోషించడం అంత సులభం కాదు. రణ్‌బీర్ ఈ పాత్ర కోసం ఎంతో అంకితభావంతో కష్టపడ్డాడు. సినిమా చూస్తే అతడి నిబద్ధత ప్రతి సన్నివేశంలో కనిపిస్తుంది. ఇలాంటి భారీ చిత్రాన్ని రూపొందించాలంటే సంకల్ప బలం, అద్భుతమైన టీమ్ అవసరం. ఈ సినిమా చేస్తున్న సమయంలో జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలు నేర్చుకున్నాం. మేకప్ నుంచి లుక్స్ వరకు ప్రతి అంశంలో అత్యంత శ్రద్ధ తీసుకుని పని చేశాం'' అని యశ్ తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ చిత్ర ట్రైలర్ నేడు విడుదల కావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో ఒకేసారి విడుదల చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా వెల్లడించారు. త్వరలోనే ట్రైలర్‌కు సంబంధించిన కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

# మరోసారి రంగంలోకి 'క్రిస్ హేమ్స్‌వర్త్'

హాలీవుడ్ స్టార్ హీరో క్రిస్ హేమ్స్‌వర్త్ నటించిన సూపర్ హిట్ యాక్షన్ ఫ్రాంచైజీ ఎక్స్‌ట్రాక్షన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తొలి చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ పొందగా, ఆ తర్వాత వచ్చిన రెండో భాగం కూడా విజయవంతమైంది. తాజాగా ఎక్స్‌ట్రాక్షన్ 3ను అధికారికంగా ప్రకటిస్తూ నెట్‌ఫ్లిక్స్, క్రిస్ హేమ్స్‌వర్త్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సందర్భంగా క్రిస్ హేమ్స్‌వర్త్, నటుడు ఇడ్రిస్ ఎల్బా, దర్శకుడు సామ్ హర్‌గ్రేవ్ కలిసి ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మూడో భాగం పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మొదటి రెండు భాగాలకు దర్శకత్వం వహించిన సామ్ హర్‌గ్రేవ్ మరోసారి మెగాఫోన్ పట్టనుండగా, క్రిస్ హేమ్స్‌వర్త్ టైలర్ రేక్ పాత్రలో తిరిగి కనిపించనున్నాడు. దీంతో ఈ యాక్షన్ ఫ్రాంచైజీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీని మాత్రం ఇంకా ప్రకటించలేదు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

# అమెజాన్ ప్రైమ్‌లో 'నాగ బంధం'



యంగ్ హీరో విరాట్ కర్ణ నటించిన పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం నాగ బంధం థియేటర్లలో విడుదలైన మూడు వారాలకే ఓటీటీలోకి అడుగుపెట్టింది. దర్శకుడు అభిషేక్ నామా తెరకెక్కించిన ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటించారు. విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొల్పిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ, ప్రారంభ వసూళ్లు మాత్రం ఆశాజనకంగా వచ్చాయి. ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. శుక్రవారం నుంచి చిత్రం ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం హిందీ మినహా తెలుగు సహా ఇతర భాషల్లో అందుబాటులోకి వచ్చింది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు ఓటీటీలో వీక్షించే అవకాశం పొందారు. భారీ విజువల్స్, పీరియాడిక్ కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం డిజిటల్ వేదికపై ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

# మంచి ఎమోషన్స్ ఉన్న 'చెన్నై లవ్ స్టోరీ'



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన చెన్నై లవ్ స్టోరీ ఎమోషనల్ లవ్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దర్శకుడు రవి నంబూరి తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీ గౌరీ ప్రియా కథానాయికగా నటించగా, త్రిగుణ్ కీలక పాత్ర పోషించాడు. కథ విషయానికి వస్తే.. ప్రేమ విఫలమవడంతో మానసికంగా కుంగిపోయిన నివి జీవితంలో దర్శకుడు కావాలనే కలతో జీవించే స్టీవెన్ శంకర్ ప్రవేశిస్తాడు. ఆ తర్వాత ఆమె జీవితంలో చోటుచేసుకునే మార్పులు, ప్రేమ, భావోద్వేగాలు, ఫాంటసీ అంశాల చుట్టూ కథ సాగుతుంది. సినిమాకు ప్రధాన బలం ఎమోషనల్ సన్నివేశాలే. కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో మంచి నటనను కనబరిచాడు. అమాయకత్వం, భావోద్వేగాలు, కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నాడు. శ్రీ గౌరీ ప్రియా కూడా కీలక సన్నివేశాల్లో అద్భుతంగా నటించి మెప్పించింది. ముఖ్యంగా సెకండాఫ్‌లో ఆమె నటన సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. త్రిగుణ్ తన పాత్రకు న్యాయం చేయగా, మణిశర్మ సంగీతం, నేపథ్య సంగీతం భావోద్వేగాలను మరింత బలపరిచాయి. అయితే దాదాపు మూడు గంటల నిడివి సినిమాకు మైనస్‌గా మారింది. ఫస్ట్ హాఫ్ తర్వాత కథనం నెమ్మదించడం, ఊహించదగ్గ మలుపులు రావడం, హీరోయిన్ పాత్రను ఎక్కువసేపు డ్రాగ్ చేయడం ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడతాయి. ప్రేమకథలో కొన్ని సంఘటనలు బలహీనంగా అనిపిస్తాయి. సాంకేతికంగా సినిమా మంచి స్థాయిలో ఉంది. విశ్వాస్ డానియల్ సినిమాటోగ్రఫీ, మణిశర్మ సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు రవి నంబూరి ఎమోషనల్ సన్నివేశాలను బాగా తెరకెక్కించినప్పటికీ, కథనాన్ని మరింత బిగుతుగా నడిపి ఉంటే సినిమా ప్రభావం ఇంకాస్త పెరిగేది. మొత్తంగా, చెన్నై లవ్ స్టోరీ మంచి ఎమోషన్స్, ప్రధాన తారాగణం నటనతో ఆకట్టుకునే లవ్ డ్రామా. కథనం కొంత నెమ్మదించినా, ప్రేమకథలు ఇష్టపడే ప్రేక్షకులకు ఒకసారి చూడదగ్గ చిత్రంగా నిలుస్తుంది.

# 'కిషోర్ తిరుమల'తో 'సాయి పల్లవి' లేడీ ఓరియెంటెడ్ మూవీ?



గ్లామర్ హంగులు, ఆర్భాటాల కంటే పాత్రకు ఉన్న ప్రాధాన్యతకే ఎక్కువ విలువ ఇచ్చే కథానాయికల్లో సాయి పల్లవి పేరు ముందుంటుంది. కథలో బలం, పాత్రలో కొత్తదనం ఉంటేనే సినిమా చేయడానికి అంగీకరించే ఆమెను అభిమానులు ప్రేమగా 'లేడీ పవర్ స్టార్' అని పిలుచుకుంటారు. సహజసిద్ధమైన నటన, అద్భుతమైన డ్యాన్స్, భావోద్వేగాలను కళ్లతోనే పలికించే అభినయంతో సాయి పల్లవి టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆమె నటించిన చాలా చిత్రాలు నటిగా ఆమె స్థాయిని మరింత పెంచాయి. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రంలో రణ్‌బీర్ కపూర్ సరసన సీత పాత్రలో నటిస్తున్న సాయి పల్లవి.. దేశవ్యాప్తంగా సినీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ సినిమా తర్వాత ఆమె కెరీర్ మరింత ఉన్నత స్థాయికి చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. మరోవైపు టాలీవుడ్‌లో మాత్రం 'తండేల్' తర్వాత ఆమె కొత్త తెలుగు సినిమాను అధికారికంగా ప్రకటించకపోవడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఫిల్మ్‌నగర్‌లో ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఫీల్‌గుడ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లకు పేరుగాంచిన దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో సాయి పల్లవి నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈసారి కిషోర్ తిరుమల తన రెగ్యులర్ శైలికి భిన్నంగా, పూర్తిగా కథానాయిక చుట్టూ తిరిగే శక్తివంతమైన లేడీ ఓరియెంటెడ్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. అంతేకాదు, ఈ కథకు మైథలాజికల్ టచ్ కూడా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ', 'ఆడవాళ్లు మీకు జోహార్లు' వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కిషోర్ తిరుమల, ఇటీవల 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విజయంతో మంచి ఫామ్‌లో ఉన్నారు. అదే జోష్‌తో సాయి పల్లవిని దృష్టిలో పెట్టుకొని ఈ కథను రూపొందించినట్లు సమాచారం. పాత్రలో ఉన్న భావోద్వేగాలు, నటనకు ఉన్న విస్తృతమైన అవకాశాలు సాయి పల్లవిని బాగా ఆకట్టుకున్నాయని, అందుకే ఆమె ఈ ప్రాజెక్ట్‌కు సానుకూలంగా స్పందించినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో సాయి పల్లవి ఇప్పటివరకు చేయని తరహా పాత్రలో కనిపించనున్నారని కూడా ప్రచారం జరుగుతోంది.

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందు ఎన్నో భారీ చిత్రాలను డా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని డా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందు ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల 'టాక్సిక్' సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277